


Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్




శనివారం, 27 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 49 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



# పెట్టుబడులకు గమ్యంగా ఎపిని నిలిపా

## రూ. 1667 కోట్లలో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి

పోలవరం కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం

టిడిపి కొనసాగివుంటే 2021 కల్లా పోలవరం పూర్తయ్యేది

రాజధానితో రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి

జగన్ రాకతో పరిస్థితి అంతా తారుమారైంది

జగన్ రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు

సేవల రంగం అభివృద్ధి చెందితేనే పురోగతి సాధ్యం

వైకాపా ఆర్థిక అవకతవకలపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల



అమరావతి,జూలై26(సూర్య వాస్తవం): విభజిత ఎపిలో 2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని.. రూ.16లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు. రూ.5లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అయితే వైకాపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ.1.44లక్షలుగా ఉందని చెప్పారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు తెలిపారు. విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46 శాతం, తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే

మిగతా 2లో..

# సైనికుల త్యాగాలను దేశం మరవదు

## ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం

కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి

పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు

షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం

లద్దాఖ్,జూలై26(సూర్య వాస్తవం): దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు

మిగతా 2లో..

## రాష్ట్ర అప్పులపై సీఎం చంద్రబాబు అబద్ధాలు

తప్పుడు ప్రచారాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం

52 రోజులుగా దాడులు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం

లెక్కలు చూపాల్సి వస్తుందనే బడ్జెట్ పెట్టడం లేదు

శ్వేత పత్రాలతో మభ్య పెట్టే యత్నం

మీడియా సమావేశంలో మాజీ సిఎం జగన్

అమరావతి,జూలై26(సూర్య వాస్తవం): రాష్ట్ర అప్పులపై సీఎం చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఆరోపించారు. శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పాలనలో

మిగతా 2లో..



## మదనపల్లి ఘటనలో ఎవ్వరినీ వదలబోం

రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా

2 లో

## దమ్ముంటే అసెంబ్లీకి రా.. చర్చిద్దాం

అప్పులపై చర్చకు సిద్ధమా జగన్

ఎపి అసెంబ్లీలో సిఎం చంద్రబాబు సవాల్

రాజకీయ సాధింపు మాకు చేతగాదని వెల్లడి

అమరావతి,జూలై26(సూర్య వాస్తవం): దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం' అని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సీఎం నారా చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటా మంటే ఊరుకోమని

మిగతా 2లో..

### గత ప్రభుత్వ హయాంలో ప్రకటన దోపిడీ

సొంత పత్రికకు ప్రకటనల ద్వారా వందల కోట్లు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో టిడిపి సభ్యుల ఆందోళన

సబాసంఘం వేయాలన్న డిమాండ్

పరిశీలిస్తామన్న మంత్రి

అమరావతి,జూలై26(సూర్య వాస్తవం): వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రకటనల కుంభకోణంపై హౌస్ కమిటీ వేయాలని తెదేపా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శాసనసభ

మిగతా 3లో..

## రెడ్‌బుక్ తెరవక ముందే ఢిల్లీలో గగ్గోలు

అదేదో అసెంబ్లీకి వచ్చి చేస్తే..సమాధానం ఇచ్చేవాళ్లం

జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి లోకేశ్

అమరావతి,జూలై26(సూర్య వాస్తవం): ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు

మిగతా 2లో..



## కేంద్రంలో రాజీరాజకీయాల్లో జగన్, కెసిఆర్

### చక్రం తిప్పే అవకాశం తప్పడంతో కొత్త ఎత్తులు

బిజెపికి చేరువగా బిఆర్ఎస్, కాంగ్రెస్ దగ్గరకు జగన్

మారుతున్న రాజకీయ సమీకరణాలు

కేంద్రంలో మూడోమారు అధికారం దక్కించుకున్న బిజెపి రాజకీయ దోబూచులాడుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలతో లోపాయకారి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు ఎంపిలు ఉన్నారు. రాజ్యసభలో బిజెపికి బలం లేదు. అందువల్ల వీరిని చేర్చుకుంటారన్న ప్రచారం ఉంది. అలాగే లోక్‌సభలో కూడా బిజెపికి సంపూర్ణ మెజార్టీ లేదు. అందువల్ల రానున్న కాలంలో అక్కడా బలం పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పుడు వైకాపాకు చెందిన ఎంపిలు నలుగురు బిజెపిలోకి వెళతారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇరు పార్టీలకు ఇది అవసరం కనుక అలా జరగవచ్చు. ఈ క్రమంలోనే ఈ రెండు ప్రాంతీయ పార్టీల నేతు కూడా తమకు ఏది మేలో అన్న ఆలోచనలో సాగుతున్నారు. జగన్ ఢిల్లీ ధర్నాతో కాంగ్రెస్‌కు దగ్గర కావాలని చూస్తున్నట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది.



న్యూఢిల్లీ,జూలై26, సూర్యవాస్తవం,ప్రతినిధి: అధికారంలో ఉండగా ఈ రెండు పార్టీలు కలసి నడిచారని అందరికీ తెలుసు. బీఆర్ఎస్, వైసీపీకి వచ్చే ఎంపి సీట్లతో ఢిల్లీలో చక్రం తిప్పవచ్చని రెండు పార్టీల నేతలు అనుకున్నారు. గతంలో ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఏపీకి ప్రత్యేకహోదా కోసం పోరాడతానని కేసీఆర్ కూడా చెప్పారు. అయితే ఎన్నికల్లో ఈ

మిగతా 3లో..

## మేటి ధీర వనిత.. హెూం మంత్రి అనిత..!

ప్రశంసలతో ముంచెత్తిన తెలుగు మహిళలు..

వైసీపీ అరాచకాలను, ఎండగట్టిన ధీశాలి

రౌడీలను దునుమాడిన అపర దుర్గాదేవి

విజయవాడలో తొలి ఘనసన్మానం..



విజయవాడ, సూర్యవాస్తవం,ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ మహిళా నేత వంగళ పూడి అనిత.. రాష్ట్ర హెూమ్ మంత్రిగా నియమితులైన సందర్భంగా, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్.అషా, రాష్ట్ర మహిళా ప్రధాన కార్య దర్శి ఆకుల జయ సత్య, మరో ప్రధాన కార్యదర్శి మజ్జిగ పద్మావతి, రాష్ట్ర అధికార ప్రతినిధి కంమ్మంపాటి శిరీష ఆధ్వర్యంలో విజయవాడలోని హెూటల్ మురళి ఫార్ట్యూన్ లో సన్మాన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర తెలుగు మహిళా నేతలు, ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వెల్లువలా వచ్చిన మహిళా నేతలు హెూం మంత్రిను ఘనంగా సన్మానించి నిలువెత్తు పూల మాలల తో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నేతలు హెూం మంత్రి అనితను ప్రశంసలతో ముంచెత్తారు. గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను, పోరాట పటిమతో ఎదుర్కొని, రాష్ట్ర మంతా ధీశాలి

మిగతా 2లో..

## గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటాం

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు హామీ

అమరావతి,జూలై26(సూర్య వాస్తవం): గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని తెలిపారు. 4317 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 1.06 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురయ్యాయి. మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. అల్లూరి జిల్లాలోనూ కొన్ని చోట్ల వరద ప్రభావం ఉంది. ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది. శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేల

మిగతా 2లో..

## భూదందాలు బయటపడుతున్నాయ్

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

అమరావతి,జూలై26(సూర్య వాస్తవం): గత ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మదనపల్లిలో ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారని, అక్రమాలు బయటపడతాయని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేశారని అన్నారు.

మిగతా 2లో..

## రెడ్‌బుక్ తెరవక ముందే ఢిల్లీలో గగ్గోలు

మొదటిపేజీ తరువాయి..

మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతలు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాగా.. 'ఏపీలో హింసాకాండ' అంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించాలంటూ పార్టీ నేతలతో కలిసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో హింసాకాండ చెలరేగిపోతోందని.. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలను ప్రోత్సహించలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలతో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ పాలన సాగుతోందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దుయ్యబట్టారు. ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో జగన్ పదేపదే లోకేశ్ రెడ్ బుక్ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే వైసీపీ అధినేత వ్యాఖ్యలపై టీడీపీ నేతలు కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయంపట్టుకుందని... ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

## గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

చొప్పున ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తాం. వ్యవసాయశాఖ, హోంశాఖ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి వరదబాధితుల్ని పరామర్శించాలని ఆదేశించా. దిల్లీలో నీతిఆయోగ్ సమావేశం కారణంగా బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్లలేకపోతున్నా. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు, అధికారులకు ఆదేశాలిచ్చాం' అని సీఎం తెలిపారు.

## భూదందాలు బయటపడుతున్నాయ్

మొదటిపేజీ తరువాయి..

మదనపల్లిలో ఫైల్స్ దగ్దం ఘటనలో గత ప్రభుత్వ పెద్దలు ఉన్నట్లు తేలిందని, పెద్దారెడ్డి...పెద్దిరెడ్డి ముఠా పేదల భూములు కొట్టేశారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సిగ్గులేకుండా జగన్ ఢిల్లీలో ధర్నా చేశారని, జగన్ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. 'కోర్టులో ఫైల్స్ దొంగతనాలు చేశాడు ఓ మంత్రి. ఇంకో మంత్రి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పత్రాలు తగలబెట్టారు. ఫైల్స్ దగ్ధం ఘటనతో మిథున్ రెడ్డి మాకు సంబంధం లేదు అన్నారు. మరి ఎవరికి సంబంధం ఉందో చెప్పాలి' అని సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మొన్నటిదాకా తమరే అధికారంలో ఉన్నారని, బీజేపీలో చేరాలని ప్రయత్నం చేశారని, ప్రయత్నం బెడిసికొట్టిందని సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అధికారం కోసం తప్పుడు పనుల నుంచి తప్పించుకోవడానికి వైసీపీ నేతలు బీజేపీ వైపు చూస్తున్నారని విమర్శించారు. చేసిన పాపాలకు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి దుర్మార్గుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అసెంబ్లీ ఎగ్గొట్టేందుకు ఢిల్లీ పారిపోయారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. శ్వేత పత్రాలపై మాట్లాడే దమ్ము, ధైర్యం వైసీపీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. '11 మంది ఉంటే ఏమైంది. ఒక్కరు చాలరా నిజాయితీగా మాట్లాడడానికి' అని సోమి రెడ్డి అన్నారు.

# పెట్టుబడులకు గమ్యంగా ఎపిని నిలిపా

మొదటిపేజీ తరువాయి..

ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళుతుందని అన్నారు. పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుది. రూ.1667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీమ ను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలవరం పూర్తయి ఉంటే రూ.45వేల కోట్ల ఆదాయం వచ్చేది. న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఏఐకి రాజధాని నిలయంగా మారేది. అమరావతికి 30వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి.



అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం. గతంలో పరిశ్రమల ద్వారా 7.72లక్షల ఉద్యోగాలు సృష్టించాం. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగాం. గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గింది. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయింది. దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్ రూ.6.94 లక్షల కోట్లు తగ్గింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా రూ.76,195 కోట్లు తగ్గిపోయిందన్నారు. ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ.7వేల కోట్లు, గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగింది. గత ప్రభుత్వం కేంద్ర పథకాలను సరిగా వినియోగించలేదు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించారు. ఏఆర్‌ఈటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారు. 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఏఆర్‌ఈటీ పెట్టారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారు. దాదాపు రూ.40వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారని చంద్రబాబు వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలను ఏవిధంగా పెంచాలనేది ఆలోచిద్దామని సభ్యులను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను అవలంబిద్దామని.. వినూత్నమైన విధానాలతో రాష్ట్రాన్ని బాగుచేద్దామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను అమలు చేస్తాం. అటు కేంద్ర ప్రభుత్వ సాయం.. ఇటు మనం కూడా కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముందుకెళ్లాలి. గత పాలకులు రాష్ట్రానికి ఎంత అన్యాయం చేశారో ప్రజలకు తెలియాలి. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఏపీని మళ్లీ రీబిల్డ్ చేయాలి. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మనమంతా అనునిత్యం పనిచేయాలని సీఎం కోరారు.

# సైనికుల త్యాగాలను దేశం మరవదు

మొదటిపేజీ తరువాయి..

చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్దానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుం టున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం.. లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందుతోందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.

## దమ్ముంటే అసెంబ్లీకి రా.. చర్చిద్దాం

మొదటిపేజీ తరువాయి..

చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ కేసులో మొత్తం 36మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహ చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.
నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం.. రాజకీయ ముసుగులో దాగనివ్వం. జగన్ మాట్లాడితే రూ.2 లక్షల 71 వేల కోట్లు బటన్ నొక్కానని అంటారు. మీరు రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు ఏపీ కోసం తెచ్చానని చెప్పి ఏం చేశారో చెప్పాలి. మద్యపాన నిషేధమని ఎవ్వరు చెప్పారు నేను చెప్పానా మీరు చెప్పారు. మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. విశాఖ రాజధాని అని చెప్పి అక్కడి ఆస్తులను కూడా తాకట్టు పెట్టారు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ ఆఫీసులో 22 ఏ ఫైళ్లు తగలబెడితే అది అగ్ని ప్రమాదం అంటారా..? దాన్ని విచారణ చేయిస్తే తప్పా. మాజీ మంత్రి వివేకాది గుండెపోటు అంటే నమ్మాలా..? చివరకు మీరే చంపారు అంటే ఒప్పుకోవాలా..? తర్వాత ఆదినారాయణ రెడ్డి చంపేశారు అన్నారు. ముచ్చుమర్రిలో తప్పుచేసిన వారిని వదిలి పెట్టమని చూపించాం. రైతుల ఆదాయం తగ్గిపోయింది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రైతులు రాష్ట్రంలో ఉన్నారు. త్వరగా ఆర్థిక వ్యవస్థను రివైవ్ చేస్తాం. ఎమ్మెల్యేలు ఒక రోడ్డు వేసుకోవాలంటే ఇవ్వలేని పరిస్థితి ఏపీలో ఉంది. నేను సీఎంగా ఉన్న నాలుగు టర్మ్‌లలో ఇలాంటి పరిస్థితి లేదు.. వైసీపీ పాలనలో వచ్చిందని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ ఘటనలో చంపినవారు ఎవరు..?..



చచ్చిపోయిన వారు ఎవరు..? నీకు సిగ్గుందా..? రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తావా...? ఆ ముసుగు తీస్తాం..?మీ బాబాయ్‌ని ఎవరు చంపాడో బయటకు తీయాలి. మాకు బాధ్యత ఉంది.. తప్పనిసరిగా బయటకు తీస్తాం. 36 మందిని మేము చంపామని అన్నావ్...? వాళ్ల పేర్లు చెప్పండి. అందులో నిజం ఉంటే నేను చర్యలు తీసుకుంటాం. అప్పుల గురించి అబద్దాలు చెప్పారు. రూ. 2 లక్షల 75 వేల కోట్లు బటన్ నొక్కి వేశామని చెప్పారు. మరి మిగతా డబ్బులు ఎక్కడ..? రూ. 9 లక్షల 73 వేల కోట్లు అప్పు మీ హయాంలో ఎలా జరిగింది..? మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం ఎలా జరిగింది..? అది అగ్నిప్రమాదమని జగన్ అబద్దాలు చెబుతున్నారు. రికార్డ్‌లను కూడా సరి చేయాల్సిన అవసరం ఉంది. బడ్జెట్ సమయంలో అన్ని విషయాలు మాట్లాడుకుందాం. ఎవరో చేసిన తప్పుకు మనం ఫలితం అనుభవిస్తున్నాం. ఎమ్మెల్యేలు వచ్చి ఒక రోడ్డు అడిగితే ఇవ్వలేని పరిస్థితి. నేను మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఎప్పుడు ఇలా చేయలేదు. అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మేటి ధీర వనిత.. హోం మంత్రి అనిత..!

మొదటిపేజీ తరువాయి..

అనిపించుకున్నారని కొనియాడారు.. విసీపీ నిరంకుశ పాలనను ప్రతినిత్యం ఆవిడ ఎండ గట్టిన తీరు, రాష్ట్ర ప్రజల్లో టీడీపీ పట్ల మరింత ఆదరణను పెంచిందని వారు కొనియాడారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విధానంలో ముందుకు సాగిన ధీరవనిత .. వంగల పూడి అనిత అని మహిళా నేతలు ప్రశంసించారు.. పార్టీ మహిళా నాయ కురాలిగా, పొలిట్ బ్యూరో సభ్యురాలిగా.. పాయికారావుపేట ఎమ్మెల్యేగా.. ఆమె సమర్థంగా పోషించిన బహుముఖ పాత్ర , పార్టీ అధిష్ఠానం, పార్టీ నేతలు, శ్రేణులు ఎన్నటికి మరువ లేరని, ఆమె సార్థతను గుర్తించి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్ర బాబు అనితను అత్యంత ప్రాధాన్యత గల్ హోం మంత్రి హోదానిచ్చి గౌరవించారని, అందుకు సీఎం చంద్రబాబు కు మహిళా విభాగం తరపున రాష్ట్ర మహిళలంతా కృతజ్ఞతలు తెలు




పుతున్నారని పేరొన్నారు. అరాచక పాలనలో వైసిపి రౌడీలను..నిద్ర పోకుండా చేసిన ధీశాలిగా హోం మంత్రిని ప్రస్తుతించారు. పార్టీకోసం నిరంతరం శ్రమపడుతూ అంచె లంచెలుగా అత్యున్నత హోం మంత్రి స్థాయికి అనిత చేరడం తెలుగుదేశం శ్రేణులతో పాటు, మహిళా విభాగానికి మరింత గర్వకారణమని వారు పేరొన్నారు. హోం మంత్రిగా అనిత సమర్థ సేవలు అందించి, మహిళా విభాగం తో పాటు యావత్ మహిళా లోకానికి గర్వకారణం గా నిలుస్తారన్న ఆశాభావాన్ని వక్తంచేశారు. మహిళా విభాగంలో తే సంవత్సరాలు మంచి పేరు తీసుకొని వస్తారు అలాగే తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, అనేక ఏళ్లుగా ఆమెతో మమేకమై అనేక ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తున్న మహిళా విభాగం నేతలను గుర్తించి, పార్టీ తరపున ప్రభుత్వం లో సముచిత స్థానం కల్పించే విధముగా హోం మంత్రి హోదాలోను.. సీనియర్ మహిళా నేతగాను కృషి చేయాలని వారంతా విజ్ఞప్తి చేసారు. రాష్టంలో తెలుగు మహిళా విభాగం మరింత బలపడేలా సీనియర్ నేతలను ప్రోత్సా హించాలని కోరారు..

## మదనపల్లి ఘటనలో ఎవ్వరినీ వదలబోం

**రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా**

రాయచోటి,జూలై26(సూర్య వాస్తవం): అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో విచారణ కొనసాగుతోందని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. ఇందులో ఎవరున్నా వదిలే ప్రసక్తి లేదన్నారు. మదనపల్లె నుంచి విజయవాడ వెళ్తూ అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన ఆయన.. అధికారులతో సమావేశమై రెవెన్యూశాఖ రికార్డులపై పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మదనపల్లె ఘటనపై 4 బృందాలు విచారణ చేస్తున్నాయని తెలిపారు. వైకాపా నాయకుడు మాధవరెడ్డి ఇప్పటికే పరారయ్యారు. ఏడుగురిని విచారిస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక రాగానే అన్ని నిజాలు తెలుస్తాయి. కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపై అనుమానం ఉంది. త్వరలోనే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం. కొందరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడుతుంది. మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశముంది. మంటల్లో దగ్ధమైన రికార్డుల రికవరీకి ప్రయత్నం చేయొచ్చు. కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల్లో లావాదేవీల రికార్డులను పరిశీలించాం. 20 ఏళ్ల తర్వాత డీ పట్టాలు ఫ్రీహోల్డ్ అవుతాయనే ఘటన జరిగినట్లు అనుమానిస్తున్నాం. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 21.16లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ అయ్యాయి. అందులో 4,400 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరిగింది. ఫ్రీహోల్డ్‌పై ఆయా జిల్లాల కలెక్టర్లు విచారణ చేపట్టారని సిసోదియా తెలిపారు.

## రాష్ట్ర అప్పులపై సీఎం చంద్రబాబు అబద్దాలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రం తిరోమనంలో వెళ్తోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 52 రోజుల్లో రాష్ట్రంలో అక్రమాలు, ఆకృత్యాలు పెరిగిపోయాయని ఆరోపణలు గుప్పించారు. ప్రశ్నించే వాళ్లను అణచివేస్తున్నారు. వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విధ్వంస పాలన సాగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. బడ్జెట్ కూడా పెట్టలేని స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. పూర్తి స్థాయి బడ్జెట్ పెడితే బాబు హామీలకు లెక్కలు చూపాల్సి వస్తుంది. అందుకే బడ్జెట్ ప్రవేశపెట్టడానికి వెనకడుగేస్తున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. బాబు పాలనలోనే రాష్ట్రం ఆర్థికంగా దిగజారిందని జగన్ అన్నారు. ఎన్నికల సమయంలో 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని చెబుతూ.. సూపర్ సిక్స్ హామీలు జగన్ విమర్శించారు. 'ఇప్పుడు అధికారం వచ్చాక అది చూపించడానికి ఇబ్బందులు పడుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో రూ.10 లక్షల కోట్ల అప్పు అయ్యిందని చూపించారు. శ్వేత పత్రాలతో మభ్య పెట్టే యత్నం చేస్తున్నారు. ఆర్బీఐ, కాగ్, రాష్ట్ర బడ్జెట్ లెక్కల ప్రకారం 2024 జూన్ వరకు కూటమి సర్కార్ గ్దదెనెక్కేవరకు రూ.5 లక్షల 18 వేల కోట్ల అప్పు మాత్రమే అయింది. చంద్రబాబు హయాంలో 21.63 శాతం దాకా అప్పు చేశారు. వైసీపీ హయాంలో 12.9 శాతం అప్పు చేశాం. కేంద్ర ఆర్థిక సర్వే మా ప్రభుత్వ పని తీరును మెచ్చుకుంది. బడ్జెట్‌లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదు. 14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం సరికాదు' అని జగన్ అన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎటు వైపు వెళ్తుందో ఆలోచించాలని, పురోగతి వైపు వెళుతుందా?.. తిరోగమనంలో వెళ్తోందా? గమనించాలని ఏపీ ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచకాలు, చంద్రబాబు విడుదల చేస్తున్న అబద్ధపు శ్వేత పత్రాలు, వైఎస్సార్‌సీపీ హయాంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలపై తాడేపల్లిలోని తన కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గత 52 రోజులుగా దాడులు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం కొనసాగుతోంది. ప్రశ్నించే వాళ్లను అణచివేసే ధోరణితో పాలన ముందుకు సాగుతోంది. విధ్వంస పాలన కొనసాగుతుంటే.. పోలీసులు పూర్తిగా ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏడు నెలల ఓటాన్ బడ్జెట్ పెడుతోంది. పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టే ధైర్యం లేంటే ఎంతటి దారుణమైన, అధ్వానమైన పాలనో అర్థం చేసుకోవాలి. ఫుల్ బ్జడెట్ పెడితే చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు ఏమైతే ఇచ్చారో.. వాటికి కేటాయింపులు చూపించాల్సిన అవసరం వస్తుంది. అందుకే ఆ పని చేయడం లేదు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రూ.2 లక్షల 72 వేల కోట్ల అప్పు ఉంది. వైఎస్సార్‌సీపీ హయాంలో ఆ అప్పు రూ.5 లక్షల 18 వేల కోట్లకు చేరింది. గ్యారెంటీలు, విద్యుత్ ఒప్పందాలు కలిపినా రూ. 7లక్షల 48 వేల కోట్లు మాత్రమే. అయినా గవర్నర్ ప్రసంగంలో అబద్ధం చెప్పించారు. ఇలా రూ. 14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం ధర్మమా?. వాస్తవాలపై గవర్నర్‌కు లేఖ రాస్తాం. ఆయనతోనూ అబద్దాలు చెప్పించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తాం. చంద్రబాబు అధికారం చేపట్టేనాటికి రూ.7 వేల కోట్లకు పైగా ఖజానా సొమ్ము ఉంది. కానీ, మేం అధికారం చేపట్టేనాటికి రూ.100 కోట్లే ఉంది. ఆ విషయాన్ని ఈనాడు కూడా రాసింది. మేం అధికారంలో ఉండగా మేనిఫెస్టోలో ప్రతీ హామీని అమలు చేశాం. డీబీటీ ద్వారా బటన్ నొక్కి రూ.2.71 లక్షల కోట్లు లబ్ధిదారులకు జమ చేశాం. పార్టీ, ప్రాంతాలు కూడా చూడకుండా అందరికీ సంక్షేమం అందించాం. చంద్రబాబు హయాంలో 21.63 శాతం దాకా అప్పు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో 12.9 శాతం అప్పు చేశాం. కేంద్ర ఎకనామిక్ సర్వే మా ప్రభుత్వ పని తీరును మెచ్చుకుంది. అయినా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యమైనట్లు చిత్రీకరించడం ఎంత వరకు సమంజసం?. బ్జడెట్‌లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే పూర్తిస్థాయి బ్జడెట్ పెట్టడం లేదు. అసలు లేని రూ.14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం ధర్మమా?. చంద్రబాబు హయాంలో 21.63 శాతం దాకా అప్పు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో 12.9 శాతం అప్పు చేశాం. కేంద్రం ఇచ్చిన అనుమతుల కన్నా తక్కువ అప్పే చేశాం. కోవిడ్ టైంలోనూ పూర్తి స్థాయి బ్జడెట్ పెట్టాం. ఆ టైంలో కేంద్రం నుంచి పన్నుల వాటా తగ్గింది. అయినా సంక్షేమం ఆపలేదు. ఈ లెక్కన ఎవరు ఆర్థికంగా ధ్వంసం చేసినట్లు? కేంద్ర ఎకనామిక్ సర్వే మా ప్రభుత్వ పని తీరును మెచ్చుకుంది. కేవలం.. బ్జడెట్‌లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదన్నారు. 2019-24మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై శ్వేతపత్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేడు సభ ముందు ఉంచారు. అయిదేళ్ల పాటు పట్టిసీమను ఆపరేట్ చేయలేదని వెల్లడించారు.



## క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**నైపుణ్యాలను మెరుగుకు ఛాంపియన్‌షిప్‌లు దోహదం చేస్తాయి.**
**ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలు**
**జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

విజయవాడ,జూలై26(సూర్య వాస్తవం): క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు.శుక్రవారం నగరంలోని పటమటలోగల చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలను కలెక్టర్ డా. జి.సృజన ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ విద్య ఏ విధంగా అయితే మనం జీవితంలో అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉపయోగపడుతుందో అదే విధంగా క్రీడలు వ్యక్తి సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని.. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు లోపాలను సవరించుకొనేందుకు ఇలాంటి ఛాంపియన్‌షిప్‌లు ఉపయోగపడతాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువులతో పాటు తమ పిల్లలను క్రీడల దిశగా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (కేడీబీఏ) ప్రెసిడెంట్, ఏపీబీఏ కార్యదర్శి, బీఏఐ జాయింట్ సెక్రటరీ డా. పి.అంకమ్మ చౌదరి మాట్లాడుతూ పారిస్ ఒలింపిక్ క్రీడల్లో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు స్వర్ణంతో పాటు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26 నుంచి 28 వరకు పోటీలు జరుగుతాయని.. అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17, అండర్-19 విభాగాల్లో మహిళలు, పురుషుల కేటగిరీలో పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని సత్తా చాటేందుకు వీలుగా నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేడీబీఏ కార్యదర్శి పరాశ శ్రీనివాస్, కేడీబీఏ వైస్ ప్రెసిడెంట్ ఎన్.మోహన్‌రావు, రిఫరీ టి.కృష్ణప్రసాద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి అడుగులు !

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు, దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి రాకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో బడ్జెట్ ప్రతిపాదనలను చూశాక హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్సుకు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కేటాయింపులు ఇంతగా గతంలో ఎప్పుడూ జరగలేదు. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. దీంతో ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడానికి వీలవుతుంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు వీలవుతుంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు కూడా కలసి రానుంది. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయింపు జరిగింది. ఇవన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉ సిగొలిపినట్ట య్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన చేసి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ హైడ్రా అనే ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేశారు. బడ్జెట్‌లో 'హైడ్రా'కు 200 కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వ సంకల్ప శుద్ధికి నిదర్శనం. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి రానున్నాయి. సుమారు 2 వేల చదరపు కిలోమీటర్లు, 27 మునిసిపాలిటీలు, 33 పంచాయ తీలను కలుపుకొని స్వయం ప్రతిపత్తితో ఉండేలా హైడ్రాను అందుబాటులోకి తెచ్చారు. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం సరికొత్తగా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను అందుబాటులోకి తెచ్చింది. భూముల ధరలకు రెక్కలు రావడంతో రాత్రికి రాత్రే మట్టిపోస్తూ చెరువులను నామరూపం లేకుండా పూడ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాల తో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷-లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి అక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేసుకుంటారు. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించనున్నారు. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పని తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నారు. ఇలా, నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో ఆవిర్భవించిన 'హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పరిరక్షణ ప్రాధికార సంస్థ హైడ్రా పనితీరుతో నగర రూపురేఖలు మారనున్నాయి.

## కార్గిల్ యుద్ధవీరుల త్యాగం అసామాన్యం - అందరికీ స్ఫూర్తి దాయకం : కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం టౌన్ సూర్య వాస్తవం: కార్గిల్ యుద్ధవీరుల త్యాగం, ధైర్య సాహసాలు అసామాన్యమని, సమాజంలో అందరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ పేర్కొన్నారు. కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవం సందర్భంగా రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో శుక్రవారం నాడు అనంతపురము కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో కార్గిల్ యుద్ధ వీరులను మాజీ సైనికులను కార్గిల్ విజయ్ దివస్ మెమెంటో, పుష్ప గుచ్ఛాలతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సైనిక్‌బోర్డు ప్రెసిడెంట్ డా.వినోద్ కుమార్ ఘనంగా సత్కరించి, కార్గిల్ యుద్ధ వీరులకు అత్యంత గౌరవాన్ని కల్పించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, కార్యాలయ సిబ్బంది, కార్గిల్ యుద్ధవీరులు మాజీ సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ 1999 మే నెల 3 నుండి దాదాపు 60 రోజుల పాటు జూలై 26 వరకు అత్యంత ఎత్తైన, మైనస్ టెంపరేచర్ ఉన్న అతిశీతల మంచు కొండలైన ద్రాస్, కార్గిల్ యుద్ధ విధుల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం పరిధి నుండి దాదాపు 30 మందికి పైగా యుద్ధ వీరులు మాజీ సైనికులు పాల్గొని, ప్రాణాలకు తెగించిచేసిన త్యాగంగొప్పదని, యుద్ధంలో శత్రు మూకలను మనదేశ భూభాగం నుండి తరిమి కొట్టి కార్గిల్ యుద్ధ విజయంలో మన జిల్లా మాజీ సైనికులు భాగస్వామ్యం కావడం ఉమ్మడి జిల్లా వాసులందరికీ గర్వకారణం, స్ఫూర్తిదాయకం అని కలెక్టర్ కొనియాడారు. అలాగే, తాను కూడా ఐఏఎస్ ట్రైనింగ్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్-చైనా బార్డర్‌లో నీరు కూడా గడ్డకట్టే మంచు పర్వతాల్లో రెండు వారాలపాటు భారత ఆర్మీ జవాన్లతో కలిసి శిక్షణ పొందానని, గ్వాలియర్ ఎయిర్ ఫోర్స్ బేసిన్‌లో, కర్ణాటక కార్వార్ నేవీ బేసిన్‌లో కూడా శిక్షణ పొందానని, దేశ



సరిహద్దుల రక్షణ, భద్రత కోసం ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ త్రివిధ దళాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబానికి దూరంగా ఉంటూ సైనిక విధులను నిర్వహించడం ఎంత క్లిష్ట తరమో తాను స్వయంగా చూశానని కలెక్టర్ డా. వినోద్ కుమార్ తన సైనిక శిక్షణ అనుభవాలను కార్గిల్ యుద్ధ వీరులతో పంచుకున్నారు. అలాగే, మాజీ సైనికుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ద్వారా ఎప్పుడూ అందుబాటులో ఉంటామని కలెక్టర్ డా. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యంగా, జిల్లా నుండి నిరుద్యోగ యువతకు భారత సైనిక త్రివిధ దళాల్లో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అందువల్ల మన జిల్లా యువత పెద్ద ఎత్తున సైన్యంలో చేరి దేశ సేవ చేసేందుకోసం ఆర్మీ సెలెక్షన్ కు కావాల్సిన శిక్షణను ఇప్పించడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, అనుభవజ్ఞులైన మాజీ సైనికులు ఇందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కోరారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ అనన్యమైన దేశభక్తితో పాటు శత్రుమూకలను మట్టికరిపించే అసాధారణ ప్రాణత్యాగ శక్తి కూడా మన భారత సైనికులకు ఉ ందని కార్గిల్ యుద్ధ విజయం మరోసారి నిరూపించిందని కొనియాడుతూ జిల్లా నుండి 30 మంది మాజీ సైనికులు కార్గిల్ యుద్ధంలో పాల్గొనడం జిల్లా వాసులందరికీ గర్వకారణమని, స్ఫూర్తిదాయకమని అన్నారు. ఉమ్మడి అనంతపురము జిల్లాలో దాదాపు 4385 మంది మాజీ సైనికులు, సైనిక వితంతువులు ఉన్నారని, వారందరి సంక్షేమం, సమస్యల పరిష్కారం, ఉద్యోగ ఉపాధి కోసం జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ అధ్యక్షతన చాలా సంవత్సరాల గ్యాప్ తరువాత ఇటీవల జిల్లా సైనిక్ బోర్డ్ సమావేశాన్ని నిర్వహించి తీసుకున్న సైనిక సంక్షేమ చర్యలను జడ్ ఎస్ డబ్ల్యూ ఓ తిమ్మప్ప వివరించగా, మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం ఎక్కువ సమయాన్ని వెచ్చించి, వేగవంతంగా చర్యలు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ను కార్గిల్ యుద్ధ వీరులు మాజీ సైనికులు ప్రశంసించారు.

అనంతరం, కార్గిల్ యుద్ధ వీరులు మాజీ సైనికులను జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఘనంగా సత్కరించి, అనంతరం మీటింగ్ హాల్ నుండి కార్గిల్ యుద్ధ వీరులను తన చేంభర్ కు గౌరవంగా తీసుకెళ్లి కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగడంతో మాజీ సైనికులు సంతోషంతో మాట్లాడుతూ ఇదివరకు ఏ కలెక్టర్ ఇవ్వని గౌరవాన్న ప్రస్తుత జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ తమకు ఇచ్చారని మాజీ సైనికులు ప్రశంసించారు.

## కేంద్రంలో రాజీరాజకీయాల్లో జగన్, కెసిఆర్

మొదటిపేజీ తరువాయి..

రెండు పార్టీలకు దెబ్బ తగిలింది. ఢిల్లీ రాజకీయ పరిణామాలు వీరి పార్టీలకు ఎప్పుడూ అనుకూలంగా మారలేదు. దీంతో అవకాశం కోసం ఎదురు చూస్తూ వచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు కోసం వైసీపీ నేతలు గట్టిగానే ప్రయత్నించారు.

కానీ ప్రయోజనం లేకపోయింది. ఏపీలో వైసీపీ గెలుస్తుందని తమకు సమాచారం ఉందని కెసిఆర్, కెటిఆర్‌లు పదే పదే ప్రచారం చేసినా ..వైసీపీకి కాలం కలసి రాలేదు. దీంతో జాతీయ రాజకీయల్లో వీరికి పాత్రేమీ లేకుండా పోయింది. బీఆర్ఎస్, వైసీపీలకు ఇప్పుడు తమకో అండ ఉండాలని జాతీయ స్థాయిలో ఎవరి రాజకీయాలు వారు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ అని వార్యంగా బీజేపీకి దగ్గరవుతోంది. అంతే అనివార్యంగా కాంగ్రెస్‌కు జగన్ దగ్గరవుతున్నారు. బీజేపీ నుంచి తన పార్టీకి పొంచి ఉన్న పెనుముప్పు నుంచి తప్పించుకునేందుకు, కవితను జైలు నుంచి బయటకు తెచ్చేందుకు బీఆర్ఎస్ కు మరో మార్గం కనిపించడం లేదని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అందుకే బీజేపీతో విలీన ఫార్ములాపై చర్చించి వచ్చారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే బీజేపీపై విమర్శలు చేయడం లేదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. బడ్జెట్‌పైనా నోఉ మెదపకపోవడం అంతులో భాగమే అంటున్నా... బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏమీ రాలేదని రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారు కానీ బీజేపీని పల్ఎలెత్తు మాట అనడంలేదు. అసెంబ్లీలోనూ అదే వరుస. రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడుతూ.. చీల్చి చెండాడుతానని అటున్న కేసీఆర్ .. కేంద్రంపై నోరు మెదపడం లేదు. వైసీపీ ఇప్పుడు కాంగ్రెస్ కూటమి వైపు వెళ్తోంది. షర్మిల రూపంలో ఏపీ కాంగ్రెస్ వైసీపీకి ముప్పుగా మారుతుందన్న స్పష్టత రావడంతో కాంగ్రెస్ కూటమి వైపు వెళ్లిపోతున్నారు. ఇండీ కూటమి వైపు వెళ్లానని చెప్పడానికే ఆయన ఢిల్లీ ధర్నాను ఉపయోగించుకున్నారని ఎవరికైనా అర్థమవుతుంది. అన్నీ ఆలోచించే జగన్ ఇండీ కూటమి నేతల మద్దతు తీసుకున్నారు. బీజేపీకి ఆయన మరోసారి దగ్గరయ్యే అవకాశాలు లేవు. మొత్తంగా బిజెపికి చేరువగా బిఆర్ఎస్, కాంగ్రెస్÷-కు చేరువగా జగన్ రాజకీయాలు సాగుతున్నాయని చెప్పవచ్చు. రాజకీయాల్లో శతృత్వం ఉండదు కనుక ఎవరు ఎవరినైనా ఆదరించవచ్చు.

## గత ప్రభుత్వ హయాంలో ప్రకటన దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రవణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, బెందాళం అశోక్ మాట్లాడారు. 2019-24 మధ్య రూ.850 కోట్ల మేర పత్రికల్లో ప్రకటనలకు ఖర్చు చేశారని.. దీనిలో పక్షపాత ధోరణి ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఏబీసీ (ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్) నివేదికకు విరుద్ధంగా గత ప్రభుత్వంలో పౌరసంబంధాల శాఖ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 15 రోజులకు తమకు కావాల్సిన పత్రికలు, మీడియాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ఇచ్చి అనుచిత లబ్ధి కలిగించారన్నారు. నాటి సీఎం జగన్ సతీమణి ఆధ్వర్యంలో నడిచిన సాక్షి పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనల డబ్బు చెల్లించారని ఆరోపించారు. అనంతరం సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దీనిపై వివరణ ఇచ్చారు. సభ్యుల డిమాండ్ మేరకు హౌస్ కమిటీ వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ అంశంపై స్పీకర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2019-24 మధ్య ప్రకటనల్లో పక్షపాత ధోరణి వాస్తవమేనని.. దీనిపై విచారణ జరిపిస్తామని వెల్లడించారు. ఒక్క సాక్షి పత్రికకే రూ.400కోట్ల మేర కేటాయించారని మంత్రి తెలిపారు.పత్రికలకు వైసీపీ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చే విషయంలో భారీ కుంభకోణం జరిగిందని సమాచారశాఖ మంత్రి పార్థసారథి ఆరోపించారు. పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడంలో పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒక్క సాక్షి పత్రికకే మొత్తం రూ. 420 కోట్ల అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇచ్చారని, ఒక జీవోను అడ్డుపెట్టుకుని అధికారులు విచ్చలవిడిగా వ్యవహరించారని, స్పీకర్‌తో మాట్లాడి హౌస్ కమిటీ వేస్తామని మంత్రి స్పష్టం చేశారు. విజయకుమార్ రెడ్డిని రిలీవ్ చేయకుండా సీఎస్, ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరించారని తేలిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. సర్కులేషన్ ప్రకారం కూడా అధికారులు వ్యవహరించలేదని, దీనిపై విచారణ చేసి.. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. సమాచార శాఖ ప్రజలు కోసం కాకుండా... జగన్ కోసం పని చేసిందని, ప్రకటనల్లో చంద్రబాబును విమర్శించారని..

ఇటువంటి ధోరణి గతంలో లేదని నక్కా ఆనంద్ బాబు అన్నారు. సాక్షికి రూ. 390 కోట్లు ఇచ్చారని, అలాగే సర్క్యులేషన్ లేని ఇంగ్లీష్ పత్రికలకు కోట్ల రూపాయలు దోచి పెట్టారని ఆరోపించారు.

ఇంగ్లీష్ మీడియా ద్వారా ఎన్నికల్లో సర్వే చేయించారని, డిజిటల్ మీడియా ద్వారా వందల కోట్లు దోచి పెట్టారని, సాక్షి ఉ ద్యోగులను ఇందులో పెట్టారని విమర్శించారు. ఎ డ్రీమ్ అనే చెత్త ఛానల్‌ను తీసుకువచ్చి పదవి కట్టబెట్టారని, దేవేందర్ రెడ్డిని తీసుకువచ్చి చైర్మన్‌ను చేసి దోచి పెట్టారని నక్కా ఆనంద్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొన్ని అనుకూల మీడియాలను అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా జగన్ వ్యవహరించారని, సచివాలయాలకు, వాలంటీర్లకు సాక్షి పేపర్లు కట్టబెట్టడం చేశారని, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని బెందాలం అశోక్ ఆరోపించారు. దీనిపై వెంటనే హౌస్ కమిటీ వేయాలని.. సొమ్మును రికవరీ చేయాలని ఆయన కోరారు. ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రిని డిపార్ట్‌మెంట్ తప్పుదోవ పట్టించిందని, సాక్షికి రూ. 292 కోట్లు, ఈనాడుకు రూ.190 కోట్లు, ఆంధ్రజ్యోతికి రూ. 21 లక్షల ప్రకటనలు ఇచ్చారని శ్రావణ్ కుమార్ అన్నారు. ఏబీసీ సర్క్యులేషన్ ప్రకారం చేయలేదని ఆరోపించారు. ఇది పెద్ద కుంభకోణమని...దీనిపై. వెంటనే విచారణ చేయాలని కోరారు. సర్క్యులేషన్ పెంచుకోవడం కోసం వాలంటీర్లు, సచివాలయం సిబ్బందికి ప్రభుత్వ సొమ్ముతో సాక్షి పత్రిక కొనిపించారని విమర్శించారు. ఈ డబ్బంతా సీఎం ఛానల్, పేపర్‌కు ఇచ్చారన్నారు. ఐదేళ్లు దోచుకున్నారని, కమిషనర్ విజయకుమార్ రెడ్డికి బదిలీ అయిందని, విచారణ పూర్తి అయ్యేవరకు ఆయనను రిలీవ్ చేయకూడదన్నారు. అడిషనల్ కమిషనర్ కస్తూరిపై చర్యలు తీసుకోవాలని, ప్రతి పథకంను నాలుగుగా విభజించి ప్రకటనలు ఇచ్చారన్నారు. జగన్ కోసం, సాక్షి మీడియాకు లాభం చేకూర్చేందుకు ప్రకటనలు ఇలా ఇచ్చారని ఆరోపించారు. జగన్ కుటుంబం అనుచిత లబ్ధి పొందిందన్నారు. అనుచిత లబ్ధి చేకూర్చిన సొమ్మును రికవరీ చేయాలన్నారు. ప్రభుత్వం , పాలకులు మారారని.. అధికారులు మాత్రం మారలేదని అన్నారు. ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రకటనలు చూస్తే పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని, పక్షపాత ధోరణి లేదని మంత్రి ఎలా చెబుతారని ధూళిపాళ నరేంద్ర అన్నారు. సభను తప్పుదోవ పట్టించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సిపిఐ నుండి చంద్రమోహన్ రాజు తొలగింపు

– పార్టీ వ్యతిరేక వ్యక్తులతో అంటకాగడం వల్లనే చంద్రమోహన్ రాజు సిపిఐ నుండి బహిష్కరణ

బద్వేల్, సూర్య వాస్తవం: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ,) బద్వేల్ ఏరియా సహాయ కార్యదర్శిగా వుంటూ గత ఆరు నెలలుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీ వ్యతిరేక వ్యక్తులతో అంటకాగి తిరుగుతూ వుండడంతో పలుద పాలుగా మాట్లాడి మందలించి నప్పటికీ తనవైకరిలో ఎలాంటి మార్పు లేని కారణంగా తక్షణమే సీపీఐ నుంచి బహిష్కరిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ప్రకటించారు. శుక్రవారం పార్టీ ఏరియా కార్యవర్గ సమావేశం పిడుగు. మస్తాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ




సమావేశంలో ఏరియా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తొలగించాలని నిర్ణయించడం జరిగింది.

ఇప్పటి నుండి సీపీఐకి చంద్ర మోహన్ రాజుకి ఎటువంటి సంబంధం లేదు అని మరియు అతనికి పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి నాయకత్వం నుండి తొలగించడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## కార్గిల్ విజయ్ దివస్.. యుద్ధంలో భారత విజయానికి 25 ఏళ్ళు!

కడప బ్యూరో సూర్యవాస్తవం: నేడు 25వ కార్గిల్ విజయ్ దివస్. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివస్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 'విజయ్




దివస్' ఈ రోజు తీవ్రమైన యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన శౌర్యాన్ని మరియు వారు చేసిన త్యాగాన్ని తెలియజేస్తుంది. పాకిస్తాన్ పై విజయవంతమైన ఈ ఆపరేషన్ కు 'ఆపరేషన్ విజయ్' అని పేరు పెట్టారు.

## ఉచిత ఇసుక అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ (ఎక్సైజ్) ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**
**-జిల్లాలో వీలైనన్ని ఎక్కువ డిసిల్టేషన్ పాయింట్లను ఏర్పాటు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

అన్నమయ్య సూర్య వాస్తవం: ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ (ఎక్సైజ్) ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ (ఎక్సైజ్) ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత ఇసుక పాలసీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీపై ఇచ్చిన జీవో 43ను కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఉచిత ఇసుకను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, వీలైనంత ఎక్కువ ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో వీలైనన్ని ఎక్కువ ఇసుక రీచ్ పాయింట్లు మరియు ఇసుక డీసిల్టేషన్ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా మైనింగ్ శాఖ మరియు జిల్లా నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక పాలసీ పై ప్రణాళికను రూపొందించుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా మైనింగ్ శాఖ అధికారి రవిప్రసాద్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిపక్ష హోదా కోసం పదేళ్లు వేయిట్ చేయాల్సిందే

**11 సీట్లు ఇచ్చింది... ప్రజలతో పోరాడడానికే మంత్రిపయ్యావుల కేశవ్ ఎద్దేవా**

అమరావతి,జూలై26(సూర్య వాస్తవం):మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా రావాలంటే ఇంకో పదేళ్లు అయినా సమయం పడుతుందని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ప్రజలు జగన్‌కు ఓట్లేసి 11సీట్లయినా ఇచ్చింది అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించమని కానీ సింగిల్ కెమెరాతో ప్రెస్‌మీట్‌లు పెట్టడానికి కాదని తేల్చిచెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో శుక్రవారం పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... అభిమానించినా, అవమానించినా నిలదొక్కుకున్న వాళ్లే రాజకీయంగా ఉండగలరని జగన్ గ్రహించాలని అన్నారు. జగన్ ఇలాగే పోతే ఉన్న 11మంది కూడా ఒక్కరయ్యే ప్రమాదముందని అన్నారు. శ్వేతపత్రంలో చూపిన రూ.9.30 లక్షల కోట్ల అప్పు ఖచ్చితంగా పెరుగుతుందని తెలిపారు. ఇండియా కూటమి ప్రతినిధులతో రహస్య చర్చల కోసం ఢిల్లీ వెళ్లానని ధైర్యంగా జగన్ చెప్పొచ్చు కదా అని అడిగారు. ప్రతిపక్ష పాత్ర నిర్వర్తించలేనని సభలో చేతులెత్తేసి కోర్టులో ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతారని



విమర్శించారు. అసెంబ్లీలో అడగాల్సినవి ఢిల్లీ వెళ్లి అడుగాతానంటున్నారని ఎద్దేవా చేశారు. కనీసం 30మంది ఎమ్మెల్సీలను మండలికైనా పంపితే వాస్తవాలు తెలుసుకునేవారని చెప్పారు. రాష్ట్రంలో ఈ నిమిషం వరకూ జగన్ ప్రభుత్వంలో పోస్టింగ్‌లో వచ్చినా ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీలుగా ఉన్న విషయం గ్రహించాలన్నారు. రాజకీయ హత్యలపై దమ్ముంటే జగన్ వివరాలు బయటపెట్టాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. శవం కనిపిస్తే రాబందు కంటే హీనంగా మాజీ సీఎం జగన్ ప్రవర్తన ఉందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... జగన్‌కు దమ్ముంటే రాజకీయ హత్యలకు సంబంధించిన వివరాలను బయటపెట్టాలన్నారు. జగన్ ప్రతి విషయంలో అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇద్దరు రౌడీలు గొడవ పడితే ఢిల్లీ వెళ్లి గొడవ చేస్తావా ? అని ప్రశ్నించారు. జగన్ బాబాయ్ హత్య నిందితులు తన భార్యతో ఫొటోలు దిగలేదా? అని నిలదీశారు. జగన్‌తో ఫొటోలు దిగిన వారంతా వివిధ కేసుల్లో నిందితులేనని స్పష్టం చేశారు. ఈ లెక్కన జగన్ పై ఎన్ని కేసులు పెట్టాలని

జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. మరోవైపు శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు. వారు చెత్తపై పన్ను వేస్తే... తాము చెత్త నుంచి విద్యుత్ పుట్టించామని మంత్రి అన్నారు. చంద్రబాబు దూరదృష్టితోనే నాడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఉ ందని తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో విద్యుత్ రంగం అస్తవ్యస్థంగా మారిందని మండిపడ్డారు. అనాలోచిత నిర్ణయాలు, పీపీఏల రద్దుతోనే విద్యుత్ లోటు అని చెప్పారు. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని భారమంతా పేద, మధ్యతరగతి వారిపైనే వేశారని గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

## చెప్పులు కుడుతున్న వ్యక్తితో రాహుల్ గాంధీ ముచ్చట్లు.....

– ఆర్థిక సాయం చేస్తానని భరోసా ఇచ్చిన జననేత

కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఇవాళ ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్‌లో పర్యటించారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ 2018 లో రాహుల్‌పై పరువు నష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే....ఈ విచారణనకు శుక్రవారం ఉదయం సుల్తాన్ పూర్ కోర్టులో



స్వయంగా విచారణకు రాహుల్ గాంధీ హాజరయ్యారు. ... ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది .....సుల్తాన్‌పూర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. ఓ వీధిలో చెప్పులు కుట్టే కొట్టు దగ్గర ఆగారు. ఆ కొట్టు ముందు కూర్చుని అక్కడ చెప్పులు కుడుతున్న వ్యక్తితో కాసేపు ముచ్చటించారు. అతని సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అతనికి తన వంతుగా ఆర్థిక సాయం చేస్తానని భరోసా ఇచ్చారు

## దివ్యాంగులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

### రాష్ట్ర అధికార ప్రతినిధి దాది శ్రీను

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

దివ్యాంగులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని దివ్యాంగుల రాష్ట్ర అధికార ప్రతినిధి దాది శీను మంగళవ శుక్రవారం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దాది శ్రీను మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం దివ్యాంగులందరికీ చాలా అన్యాయం చేసిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మరియు నారా




లోకేష్ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లామన్నారు.వారు వెంటనే తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అని, అదేవిధంగా మండలంలోని దివ్యాంగులందరికీ ఇళ్ల స్థలాలు మరియు ఆర్టీసీ బస్సులులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. మండలంలోని దివ్యాంగులు అని చెప్పుకుంటూ తప్పుడు పత్రాలు చూపించి పెన్షన్ పొందుటకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండల వారీగా ఏదైనా సమస్య ఎదురైతే కింద తెలిపినటువంటి ఫోన్ నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.
8886225285, 9550878889. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి శివకుమార్, దివ్యాంగుల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరగా ప్రారంభించండి

రైల్వే కోడూరు సూర్య వాస్తవం.

పట్టణంలో గత మూడు నెలల క్రితం నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రిని దాదాపు 8 కోట్ల రూపాయలతో నిర్మించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దాదాపు 50 పడకల ఆసుపత్రిని మూసివేసి ఉండడం పట్ల రైల్వే కోడూరు ప్రజలు ఎందుకు నిర్మించారో, ఎందుకు వాడుకలేక తేవడం లేదో అర్థం కాని పరిస్థితిలలో కోడూరు ప్రజలు ఆలోచనలో ఉన్నారు. ముఖ్యంగా కోడూరు పంచాయతీ మేజర్ పంచాయతీగా ఉండడం ఈ పరిధిలోని 21 గ్రామపంచాయతీలలోనూ నిరుపేదలు ప్రభుత్వాసుపత్రికి వచ్చి పలు వైద్య సేవలను పొందుతున్నారు. అయితే అప్పటి ప్రభుత్వం దాదాపు 50 పడకల ఆసుపత్రిని నిర్మాణాలు చేపట్టి నిరుపయోగంగా తాళం వేసి ఉండడం గమనార్హం. అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అత్యంత మెరుగైన వైద్యం కోసం కోట్లాది రూపాయల వెచ్చించి నిర్మాణం చేపట్టి ఉన్నారని అయితే, ఎందుకు వేసిన తాళం వేసినట్టే ఉండడం ప్రజలలో ఒక అప నమ్మకాన్ని కలిగి ఉన్నారు. ముఖ్యంగా అత్యంత వైభవంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని వాడుక లోకి తెస్తే ఎంతోమంది రోగులు తిరుపతి చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ ప్రాంతంలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని కూడా ప్రజలు విశ్వాసంతో ఉన్నారు. అయితే ఇది ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానంద రెడ్డి తన సొంత నియోజకవర్గమైన రైల్వేకోడూరు పట్టణంలో నిరుపేదలకు చక్కటి వైద్య సేవలు అందజేయాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విషయం విధితమే. అయితే ప్రస్తుతం ఈ ఆసుపత్రిని వాడుక లోకి తెచ్చి ప్రజా ఆరోగ్య సేవలను అందజేయాలని కూడా ముక్కా రూపానంద రెడ్డికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని ఏరియాలలో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి చరిత్ర సృష్టించారు




# వరి నారు కొనలు తుంచి,నాటడం వలన కాండం తొలుచు పురుగు నివారణ

### మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి

సిద్దవటం సూర్యవాస్తవం

వరి నారు కొనలు తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు నివారించవచ్చునని మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి తెలిపారు. సిద్ధవటం మండలంలోని ఖాజీపల్లి, దేగనవాండ్లపల్లి గ్రామంలోని వరి పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ కాండం తొలుచు పురుగు మరియూ ఆకు చుట్టు పురుగు గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు క్లోరోపైరీ పాస్ అనే మందును ఒక లీటర్ నీటికి 2 ఎంఎల్ చొప్పున మరియు కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరానికి 10 కేజీలు చొప్పున ఇసుకతో కలిపి చల్లుకోవలెనన్నారు. పొలం నాటే సమయంలో వరి నారు కొనలు తుంచి నాటడం చేయవలెనని, తద్వారా కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుందన్నారు.
కాండం తొలుచు పురుగు తల్లి పురుగు గుడ్లను నారు కొనల పై సామూహికంగా పెట్టీ నూగుతో కప్పి ఉంచుతుందన్నారు. కొనలు తుంచి నాటడం వలన ఈ సమస్యాత్మక పురుగును ప్రారంభ దశలోనే నివారించవచ్చునన్నారు.
తద్వారా పురుగు మందులు వినియోగం గణనీయంగా తగ్గించవచ్చునన్నారు. అలాగే ప్రతి 2 మీటర్లుకూ ఒక అడుగు విస్తీర్ణం చొప్పున కాలి బాటలు తీయాలని, తద్వారా దోమ పోటు నివారణకు మార్గం సుగుమమవుతుందన్నారు. రసాయనిక మందులు పిచికారి, ఎరువుల వేయడానికి అనువుగా ఉంటుందన్నారు. వరి గట్లు చాలా చిన్నవిగా వున్నట్లు గమనించడం జరిగిందన్నారు. కనీసం ఒక అడుగు ఉండాలని, రాక పోకలకు అనువుగా ఉంటుందన్నారు. అలాగే సస్య రక్షణ కు వేప గింజల ద్రావణం వాడాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క రైతు భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. భాస్వరం ఎరువులు అయినటువంటి డిఏపి మరియు సింగిల్ సూపర్ ఫాస్ట్ అయినటువంటి ఎరువులను దుక్కిలోనే వేసుకోవాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయసాయ సహాయకులు వంశీ, శివ, ఫణీంద్ర, రైతులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య నిర్వహణపై కమిషనర్ సీరియస్ ....- రహమత్ పురం పరిశీలనలో కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి

హిందూపురం జూలై 26 సూర్య వాస్తవం

పట్టణంలోని రహమత్ పురం ప్రాంతంలో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యాన్ని పరిశీలన చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి శానిటరీ ఇన్స్ పెక్టర్,



సచివాలయ శానిటరీ సెక్రటరీ లపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తమ వార్డులో అపరిశుభ్రం తాండవిస్తున్నదని, దీనిపై ఎన్నిసార్లు శానిటేషన్ సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని వార్డ్ కౌన్సిలర్ షాజియా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డిని కోరారు. దీనిపై శుక్రవారం ఉదయం కమిషనర్ వార్డులో పర్యటించారు. ప్రధాన రహదారి పక్కన హెూటల్ నిర్వాహకులు రోడ్డును ఆక్రమించుకుని పొయ్యిలు పెట్టుకుని వంటలు చేస్తుండాన్ని చూసి హెూటల్ నిర్వాహకులపై తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పిలిచి మంటలను ఆర్పించారు. ఇకపై ఎవరైనా రోడ్డును ఆక్రమించుకుని పొయ్యిలు పెట్టుకొని వంటలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెూటల్ లోపలే వంటలు చేసుకోవాలని సూచించారు. ఇలాంటివి పునరుద్ధరణ అయితే ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి, శాఖ పరమ చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న చెత్తను చూసి సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ ని వార్డులో విధులు నిర్వహిస్తున్నారా...? కాలక్షేపం చేస్తున్నారా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై చెత్త నిలువలు ఉంటే మేము జారీ చేసి, శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్కడే ఉండి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న చెత్తను శుభ్రం చేయించారు. అనంతరం వార్డులో పర్యటించి మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడాన్ని పరిశీలన చేసి శానిటీషన్ సిబ్బందిపై మండిపడ్డారు. మూడు రోజుల్లో వార్డులో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, లేనిపక్షంలో శానిటరీ ఇన్స్ పెక్టర్, సచివాలయ శానిటరీ సెక్రటరీ లపై చర్యలు తీసుకుంటానని, ప్రత్యేక ప్రణాళికతో వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రతి వార్డును ఆకస్మికంగా తనిఖీ చేస్తానని ఏ వార్డులో పారిశుద్ధ్యం లోపించిన ఆయా సచివాలయ సెక్రటరీ లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో డాక్టర్ భాషా, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రక్షాళన దిశగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అన్నమయ్య జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్

రాయచోటి సూర్య వాస్తవం

ఐసిడిఎస్ ప్రక్షాళన దిశగా అన్నమయ్య జిల్లాలోని 11ప్రాజెక్టుల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినూత్న కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టారు. ఐసిడిఎస్ రాష్ట్రవ్యాప్తంగా గర్భవతులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా ప్రీస్కూల్ విద్యను కూడా






అందిస్తున్న సంగతి తెలిసినదే. అన్నమయ్య జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శశికళ ఆదేశాల మేరకు జిల్లాలోని 11 ప్రాజెక్టుల సిడిపిఓలు వారు పనిచేయుచున్న ప్రాజెక్టు కాకుండా వేరే ప్రాజెక్టుల్లో ఈరోజు అనగా 26.07.2024 తేదీన ఒక్కొక్కరు 2నుండి 8 సెంటర్లును తనిఖీలు నిర్వహించడమైనది. ఈ తనిఖీలలో ప్రధానంగా ప్రీస్కూల్ హాజరు, రిజిస్టర్ల నిర్వహణ, ప్రీస్కూల్ కార్యక్రమాలు, ప్రీస్కూల్ మెటీరియల్ ,సెంటర్ల నిర్వహణ, త్రాగునీరు లాంటి అనేక అంశాలను పరిశీలించి అంగన్వాడి వర్కర్లకు తగు సూచనలు ఇవ్వడమైనది. అంగన్వాడి వ్యవస్థకు గుండెకాయ లాంటి ప్రీస్కూల్ నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని మెనూ కచ్చితంగా పాటించాలని సూచించారు.

## మాధ్యమిక విద్యలోనే ఉజ్వల భవిష్యత్తును ఎంచుకోవాలి

### ఏడీఈవో ప్రకాష్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

మాధ్యమిక విద్య లోనే ఉజ్వల భవిష్యత్తును ఎంచుకోవాలని అన్నమయ్య జిల్లా డీఈవో శివప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రెండు పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టిక,ఉపాధ్యాయుల హాజరు పట్టిక,మధ్యాహ్న భోజన పథకం హాజరును ఆయన పరిశీలించారు.రెండు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆయన విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెసన్ ప్లాన్లు టిఎల్ఎం మరియు సి.భి.ఏస్.సి, స్టేట్ సిలబస్ రెండిటిని పూర్తిస్థాయిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. టీచింగ్ డైరీలను ఆయన పరిశీలించారు.రాబోయే 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో 100% ఫలితాలు సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు.స్కిల్ డే, శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ఆయన సంభాషించారు. బోధన విద్యావేత్తలతో డిజిటల్ లైజేషన్ ను ఎలా ఉపయోగించుకోవాలి అన్న విషయాలపై విద్యార్థులకు సూచించారు.రాబోయే కాలంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు.ఇంటర్మీడియట్ చదివితేనే భవిష్యత్తు మారుతుందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించినప్పుడే తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు వస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు. పాఠశాలల్లో నూతన విద్యా విధానం సెంటర్ సిలబస్ ను విద్యార్థులు వరంల భావించి చదువుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలోనూ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి,



కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపల్ నాగయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్‌ను చంపిన కేసులో ముద్దాయికి రిమాండ్

బంగారుపాళ్యం, సూర్య వాస్తవం:

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మహాసముద్రం టోల్గేట్ వద్ద గత నాలుగు రోజుల క్రితం ఒక బస్సు డ్రైవర్‌ని మరో బస్సు డ్రైవర్ గుద్ది చంపిన కేసులో సంబంధించి బంగారుపాళ్యం పోలీస్ వారు 25-07-2024 వ తేదీ సాయంత్రం ఐదున్నర గంటలకు బంగారుపాలెం పోలీస్ స్టేషన్ వద్ద అరెస్టు చేసి, శుక్రవారం ముద్దాయి కోనపురెడ్డి శ్రీనివాసరావు(56) విజయవాడ సిటీ ఇతనిని రిమాండ్ నిమిత్తం శుక్రవారం చిత్తూరు కోర్టుకు తరలించినట్లు బంగారుపాలెం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ యు.లక్ష్మయ్య తెలిపారు



# అధికార టీడీపీ పార్టీలో అసమ్మతి సెగలు

### వర్గాలుగా విడిపోయిన తెలుగు తమ్ముళ్లు

### రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుగవాసి కాదని ఫిర్యాదు

సిద్దవటం సూర్యవాస్తవం

అధికార టీడీపీలో అసమ్మతి సెగలు జోరందుకున్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చి 52 రోజుల్లోనే ఓ వర్గం సుగవాసి రాజంపేట ఇంచార్జ్ కాదని పార్టీ



ఇంచార్జిని నియమించేంత వరకు ఆయన చెబితే ఏ పని చెయ్యవద్దని శుక్రవారం మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి ఆయనపై అసమ్మతిని వెల్లగక్కింది. సిద్దవటం మండలంలో బత్యాల వర్గం, చమర్తి వర్గం, ఎన్నికలలో టీడీపీ అధిష్టానం టికెట్ కేటాయించడంతో సుగవాసి వర్గం ఉంది. సుగవాసి సుబ్రహ్మణ్యం ఎన్నికలలో ఓటమి పాలవడంతో అధిష్టానం ఆయనే ఇంచార్జ్ గా నియమిస్తుందని భావించారు. ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వైసీపీలో ఉన్న కొందరు నాయకులు టీడీపీలో చేరారు. సిద్ధవటం మండలంలో ఆ నాయకులు టీడీపీ లో చేరిప్పటికి వైసీపీ మెజారిటీ రావడంతో సుగవాసి తమను పట్టించుకోవడం లేదని, తమ పనులు జరగడం లేదని ఒక వర్గం భావిస్తోంది. కొందరు పాత టీడీపీ నేతలను కలుపుకుని సుగవాసిపై తమ అక్కసును వెళ్ళగోక్కినట్లు తెలుస్తోంది. అలాగే సిద్దవటం మండలంలో రేషన్ డీలర్ల విషయంలో కూడా సుగవాసి కొందరి పేర్లను సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తాము కూడా టీడీపీ వర్గీయులేనని తమకు కూడా రేషన్ డీలర్లుగా నియమించాలని పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఇలా సిద్దవటం మండలంలో తెలుగుతమ్ముళ్లు గ్రూపులుగా విడిపోయి ఫిర్యాదులు చేసుకుంటున్నారు.

**ఇన్చార్జ్ ను నియమించేంత వరకు ఏ నిర్ణయం తీసుకోకండి: టీడీపీ నేతలు**

రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ పార్టీ ఎవ్వరిని నియమించలేదు. ఇన్చార్జ్ ను నియమించే వరకు అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సిద్దవటం మండలం తహశీల్దారు టీడీపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, కాడే చెంచయ్య నాయుడు, జవహర్ బాషాతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పై అధికారుల ఆదేశాల ప్రకారం తాను నడుచుకుంటానని తహశీల్దార్ వారికి సమాధానమిచ్చారు.

## వ్యవసాయం నిలవాలి రైతు గెలవాలి .. రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనం విజయవంతం చేయండి

అన్నమయ్య సూర్య వాస్తవం

రాష్ట్రంలో వ్యవసాయం నిలవాలి – రైతు గెలవాలి అనే నినాదంతో ఈనెల 29 నుంచి మూడు రోజులు మదనపల్లె పట్టణం ఎన్విఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి కోరారు రాయచోటి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం రైతు సమ్మేళనం కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిపోతున్న రైతు గౌరవంగా జీవించగలిగే పరిస్థితులు లేవన్నారు పాలకుల విధానాల కారణంగా రైతులు కౌలు రైతులు గ్రామీణ చేతి వృత్తిదారుల స్థితిగతులు రోజురోజుకు దిగజారి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు వాడకం వల్ల రైతులకు దిగుబడి తగ్గి నష్టాల పాలవుతున్నారు దీంతో అప్పులు తీర్చలేక పలువురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి ఆలోచన చేస్తుందన్నారు రైతులే దేశానికి ఎన్నెముకంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతును నిర్లక్ష్యం చేయడం జరుగుతుందన్నారు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు ప్రకారం రైతాంగ ఉత్పత్తులకు మద్దతు ధరలు దక్కడం లేదు రైతులు కౌలు రైతులకు అవసరమైన రుణాలు అందడం లేదు పంటలన్నిటికీ పంటల బీమా అందని ద్రాక్ష అయింది ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం దక్కేది అంతంత మాత్రమేనని రంగారెడ్డి తెలిపారు నీటి ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు వెలుగల్లు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన కాలవల నిర్మాణం చేపట్టక పోవడంతో సాగునీరు అందక ప్రాజెక్టు కింద భూములు సాగుకు నోసుకోక బిల్లుగా దర్శనమిస్తున్నాయని రంగారెడ్డి ఆరోపించారు



# సమష్టిగా కృషితోనే పోలీసు శాఖకు మంచి పేరు

శాంతిభద్రతల పరిరక్షణలో అందరం మమేకమై జిల్లాను ప్రశాంతంగా ఉంచుదాం

– మనమంతా ఒక కుటుంబం... మీరు, నేను వేరుకాదు...ఏదైనా అందరం కలిసే కృషి చేద్దాం

ఏ.ఆర్ పోలీసులు, హెూంగార్డులు నిర్వహించిన పరేడ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ : జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):

అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఈరోజు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఏ.ఆర్ సాయుధ బలగాలు, మరియు హెూంగార్డులు నిర్వహించిన పరేడ్ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. పరేడ్ బాగా చేశారు. యూనిఫాం సర్వీస్ లో ఏ.ఆర్ , హెూంగార్డులు సివిల్ పోలీసులతో పాటు ప్రాధాన్యతగా సేవలు అందిస్తున్నారు.

చాలా బాధ్యతగా విధులు చేస్తున్నారు. ప్రిజినర్స్ ఎస్కార్ట్, గార్డు విధులతో మొదలుకొని అన్నిరకాల విధులు అంకితభావంతో చేస్తారు. అనంతపురం జిల్లా ఏ.ఆర్ పోలీసులకు రాష్ట్రంలోనే ప్రత్యేకత ఉంది. క్రమశిక్షణ, అంకితభావంతో పని చేస్తారనే భావన ఉంది. ఇంకా బాగా పని చేయండి మీ విధులు, సంక్షేమం, మీ సమస్యల పరిష్కారం గురించి కృషి చేస్తాను. అందరికీ సమాన విధులు ఉండేలా చేస్తాం. ఒత్తిడి తగ్గించేందుకు కృషి చేస్తాం. సమాజంలో యూనిఫాంకు మంచి విలువలు ఉన్నాయి. పోలీసుశాఖకు చెడ్డపేరు తెచ్చేవిధంగా ఎవరూ ప్రవర్తించరాదు. యూనిఫాం ధరించి విధుల్లో ఉన్నప్పుడు పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా మసలుకోవాలి. ప్రజలతో ఉన్నప్పుడు మంచిగా మెలగాలి. పనిష్మెంట్ లు ఇచ్చి పని చేయించుకోను. కానీ... అంతదాకా తీసుకురాకండి. మీరంతా నా వాళ్లు. మనమంతా ఒక కుటుంబం అనే భావనలో ఉంటాను. ప్రిజినర్స్ ఎస్కార్ట్, పికెట్ విధుల్లో ఎలా ఉండాలో సూచనలు చేశారు. సివిల్ పోలీసులు,



ఏ.ఆర్ పోలీసులు సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యం మెరుగదల మరియు ఫిజికల్ ఫిట్నెస్ కోసం ప్రతీరోజూ గ్రౌండ్, ప్రాక్టీస్ వదలకూడదు. మీ ఆరోగ్యం బాగుంటునే మీ కుటుంబం కూడా బాగుంటుందని గుర్తుంచుకోవాలి.



ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటేనే విధుల్లో సమర్థవంతంగా పని చేయవచ్చు. అనంతరం ఏ.ఆర్ , హెూంగార్డులను ముఖాముఖిగా మాట్లాడి వారి విధుల్లో మరియు ఆరోగ్య, విద్య, తదితర అంశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ .విజయభాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆర్.ఐ లు మధు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, పలువురు ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## పొలం బడి పై అవగాహన కార్యక్రమం

పామిడి రూరల్ (సూర్య వాస్తవం )

పామిడి మండల పరిధిలోనీ కండ్లపల్లి గ్రామంలో రైతుసేవా కేంద్రంలో రైతులకు ఉపయోగపడే పొలం బడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ అధికారి లీనా వసుంధర మరియు వెంకటరాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనీ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి కుటుంబం బాగుండాలంటే మీరు పండించే పంటల్లో రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన



ఎరువులు వేసి పండించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలన్నారు. తక్కువ పెట్టుబడి తో పండించే పంటలు కొర్ర, జొన్న, కంది, వేరుశనగ వంటివి పండించి రైతులకు లాభసాటిగా వారికి ఉపయోగపడే విధంగా మట్టి పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా త్వరలో రైతు సేవా కేంద్రం లాంటివి ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, వ్యవసాయ సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో గూగూడు కుళ్ళాయస్వామి పదినాళ్ళ జారతాల

నార్పల సూర్య వాస్తవం: మహి మాన్వితుడు గూగూడు కుల్లాయస్వామి పదిరోజుల జారతాల కార్యక్రమం ఆలయ అర్చకులు శుక్రవారం భక్తి





శ్రద్దల తో నిర్వహించారు. ఈనెల 7నుంచి 19వరకు గూగూడు కుల్లాయస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుల్లాయ స్వామి మకానం ముందున్న అగ్నిగుండం ను ఉత్సవాలు ముగిసిన అనంతరం పూడ్చి పెట్టే ఆచారం గత 102 సంవత్సరాలుగా కోనసాగుతుంది. దీనిలో భాగంగానే ఆలయ ప్రధాన అర్చకులు హూసేనప్ప షాకీర్ అగ్నిగుండం వద్ద చెక్కెర చదివింపులు చేయగా అగ్ని గుండం ను ముస్లిం సోదరులు పూడిచి పైన కంబగొబ్బరి ( ఒకరకమైన తులసి) మొక్క నాటారు. సాయంత్రం ఆలయ అయకట్టుదారులు 11 కులాలకు సంబంధించిన వారు స్వామివారికి కందూరు చది వింపులు చేయించి విందారగించారు. ఈకార్యక్రమంలో ఈఓ సాకేతపురం శోభ, అర్చకులు హూసేనప్ప, షాకీర్, సర్పంచ్ రమణ కుమారి శివయ్య, ఎంపీటీసి రాజారెడ్డి, గ్రామపెద్దలు పి ఓ ఓబులేసు, రాజన్న, నరసింహులు, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## అధికార టీడీపీ పార్టీలో అసమ్మతి సెగలు

**-వర్గాలుగా విడిపోయిన తెలుగు తమ్ముళ్లు**

**-రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుగవాసి కాదని ఫిర్యాదు**

సిద్దవటం సూర్యవాస్తవం: అధికార టీడీపీలో అసమ్మతి సెగలు జోరందుకున్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చి 52 రోజుల్లోనే ఓ వర్గం సుగవాసి రాజంపేట ఇంచార్జ్ కాదని పార్టీ ఇంచార్జిని నియమించేంత వరకు ఆయన చెబితే ఏపని చెయ్యవద్దని శుక్రవారం మండల స్థాయి



అధికారులకు ఫిర్యాదుచేసి ఆయనపై అసమ్మతిని వెల్లగక్కింది. సిద్దవటం మండలంలో బత్యాల వర్గం, చమర్తి వర్గం, ఎన్నికలలో టీడీపీ అధిష్టానం టికెట్ కేటాయించడంతో సుగవాసివర్గం ఉంది. సుగవాసి సుబ్రహ్మణ్యం ఎన్నికలలో ఓటమి పాలవడంతో అధిష్టానం ఆయనే ఇంచార్జ్ గా నియమిస్తుందని భావించారు. ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వైసీపీలో ఉన్న కొందరు నాయకులు టీడీపీలో చేరారు. సిద్దవటం మండలంలో ఆ నాయకులు టీడీపీలో చేరిప్పటికి వైసీపీ మెజారిటీ రావడంతో సుగవాసి తమను పట్టించుకోవడం లేదని, తమ పనులు జరగడంలేదని ఒకవర్గం భావిస్తోంది. కొందరు పాత టీడీపీ నేతలను కలుపుకుని సుగవాసిపై తమ అక్కసును వెళ్ళగోక్కినట్లు తెలుస్తోంది. అలాగే సిద్దవటం మండలంలో రేషన్ డీలర్ల విషయంలో కూడా సుగవాసి కొందరి పేర్లను సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తాము కూడా టీడీపీ వర్గీయులేనని తమకు కూడా రేషన్ డీలర్లుగా నియమించాలని పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఇలా సిద్దవటం మండలంలో తెలుగుతమ్ముళ గ్రూపులుగా విడిపోయి ఫిర్యాదులు చేసుకుంటున్నారు.

ఇన్చార్జ్ను నియమించేంత వరకు ఏనిర్ణయం తీసుకోకండి: టీడీపీ నేతలు

రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ పార్టీ ఎవ్వరిని నియమించలేదు. ఇన్చార్జ్ ను నియమించే వరకు అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సిద్దవటం మండలం తహశీల్దారు టీడీపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, కాడే చెంచయ్య నాయుడు, జవహర్ బాషాతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పై అధికారుల ఆదేశాల ప్రకారం తాను నడుచుకుంటానని తహశీల్దార్ వారికి సమాధానమిచ్చారు.

## అవినీతికి కేరాఫ్ బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి...

నలుగురు వ్యక్తులను వారదులుగా పెట్టుకొని వసూళ్ల పర్వం...

వాల్మీకి జయంతోత్సవాల్లో రూ 10 లక్షలు చేతివాటం...

తక్షణమే సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్...

అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల కండువాలతో నిరసన

అనంతపురం టౌన్, (సూర్య వాస్తవం):

విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలి ఎక్కడ పనిచేసిన అక్రమార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి, జనసేన విద్యార్థి విభాగం సిద్దు, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సి ఆర్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... డిడి కుష్బూ కొఠారి ఎక్కడ పనిచేసిన తనదైన అవినీతి ముద్ర వేసుకున్నారన్నారు. నలుగురు వ్యక్తులను వారదులుగా పెట్టుకొని వారి ద్వారా వసూళ్ల పర్వాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వార్డెన్ లను బెదిరించడం, వేధించడం, అక్రమ డిప్యూటేషన్ల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఈడిగా ఉన్న సమయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి ఇతర ఉత్సవాల్లో రూ 10 లక్షలకు పైగా చేతివాటం ప్రదర్శించారని కార్యాలయ వర్గాలే బాహాటంగా చెబుతున్నాయన్నారు. విచారణ అధికారులను కూడా ప్రలోభాలకు గురి చేయడం లేదా తప్పు దోవ పట్టించడంలో డిడి కుష్బూ కొఠారి సిద్ధహస్తురాలని ఆరోపించారు. తక్షణమే ఆమె అవినీతిపై విచారణ జరిపించడంతోపాటు సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు మరింత



ఉధృతం చేస్తామని పృథ్వి, సిద్దు, వినోద్ కుమార్ హెచ్చరించారు.

## అన్న క్యాంటీన్లు సిద్ధం చేయండి: పీవీవీఎస్ మూర్తి

అనంతపురం (సూర్య వాస్తవం):

అనంతపురంలోని అన్న క్యాంటీన్ల మరమ్మతులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు మున్సిపల్ ఆర్డీ, ఇన్చార్జి కమిషనరు పీవీవీఎస్ మూర్తి పేర్కొన్నారు. గురువారం నగరపాలక ఛాంబర్లో ఆయన పలు



శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాలువల్లో పూడికతీత పనులను విధిగా చేపట్టాలన్నారు. నగరంలోని నీటిశుద్ధి ప్లాంట్ల నాణ్యత ప్రమాణాలపై ఆరాతీశారు. మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించి ప్రయాణం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్





సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడానికి కావలసిన జాగ్రత్తలు పాటించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో కొన్నిచోట్ల మెయింటెనెన్స్ బాగా లేదని, ఆయాచోట్ల ప్లాంటేషన్, లైటింగ్ చేపట్టాలన్నారు. నగరంలో పలుచోట్ల నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను నివారించాలని, నగరంలోని పోలీస్ పెట్రోల్ బంకువద్ద ఇతర రద్దీప్రదేశాలలో వాహనదారులు సౌండ్ పొల్యూషన్ చేయకుండా ఉండేందుకు, అవగాహన కల్పించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా అనంతపురం పట్టణంలో వీధుల్లో ఆవులు, కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందువలన ఈ సమస్య పరిష్కరించే విధంగా మున్సిపల్ కమిషనర్ చర్య తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, డీఎస్పీ ఆంథోనప్ప, ట్రాఫిక్ ఎస్ఐ, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఈఈ ప్రసాద రెడ్డి, ఆర్డిటి కోఆర్డినేటర్ తిప్పేస్వామి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని పట్టుకున్నపోలీసులు.....

-ఫినోలెక్స్ కేబుల్ బాక్సుల మాటున అక్రమ మద్యం రవాణా

– ఇద్దరు అరెస్టు ..... పరారీలో మరో ఇద్దరు

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):

గోవా నుంచి అనంతపురం జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని





పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ అక్రమ రవాణా కు సంబంధించిన సమాచారం అందుకున్న డిటిఎఫ్ సి.ఐ వి.వెంకటలక్ష్మి, ఇంటెలిజెన్స్ సి.ఐ కృష్ణ, రాయదుర్గం సెబ్ సి.ఐ మురళి మోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది బృందంగా వెళ్లి నిన్న అర్ధరాత్రి రాయదుర్గం మండలం ఉడేగోళం వద్ద హైవేపై వాహన తనిఖీలు నిర్వహించారు.

ఐషర్ వాహనంలో గోవా నుండీ ఫినోలెక్స్ కేబుల్ బాక్సులను ఉంచి మద్యలో 147 బాక్సుల గోవా మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమ మద్యంను జిల్లాలోని యల్లనూరు మండలం కూచివారిపల్లికి తరలించి అక్కడ అధిక ధరలకు విక్రయించేందుకు సిద్ధమైనట్లు విచారణలో తేలింది. గోవా నుండీ తెలంగాణలోని నాచారంకు ఫినోలెక్స్ కేబుల్ బాక్సులు తీసికెళ్లాల్సి ఉండగా ... అక్రమంగా గోవా మద్యమును ఫినోలెక్స్ కేబుల్ బాక్సుల మధ్యలో ఉంచి అక్రమంగా జిల్లాలోకి తరలించసాగారు. కానీ జిల్లా ఎస్పీ కి పక్కా రాబడిన సమాచారంతో జిల్లా సెబ్ అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో డిటిఎఫ్, ఇంటెలిజెన్స్ టీంలు మరియు రాయదుర్గం సెబ్ స్టేషన్ సి.ఐ లు ఈ అక్రమ రవాణా గుట్టు రట్టు చేశారు. సీజ్ చేసిన మద్యం, ఐచర్ , ఫినోలెక్స్ కేబుల్ వైర్లు విలువ రూ .80 50 లక్షలు ఉంటుందన్నారు. అరెస్టయిన వారు ఇద్దరూ డ్రైవర్లే. పరారీలో ఉన్న మిగితా ఇద్దరు ఫైనాన్స్, ట్రాన్సుపోర్ట్ వెహికల్స్ నిర్వహిస్తున్నారు. పరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలిస్తున్నారు. గోవా మద్యం అక్రమ రవాణాను చాకచక్యముగా పట్టుకున్న డిటిఎఫ్ సి.ఐ వి.వెంకటలక్ష్మి, ఇంటెలిజెన్స్ సి.ఐ కృష్ణ , రాయదుర్గం సెబ్ సి.ఐ మురళి మోహన్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించారు.

## గాయపడిన జనసేన కార్యకర్తకు నియోజకవర్గ సమన్వయకర్త చెక్కు అందజేత

-క్రియాశీలక సభ్యత్వం-భద్రమైన భవితవ్యం..

గుత్తి గ్రామీణం(సూర్య వాస్తవం):

మండల పరిధిలో బసినేపల్లి తండా గ్రామానికి చెందిన లక్ష్మణ్ నాయక్ గత ఆరు నెలల క్రితం యాక్సిడెంట్ జరిగి గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా క్రియాశీలక సభ్యత్వం నమోదు కారణంగా ఇతనికి అన్నివిధాలుగా అర్హుడని పార్టీవర్గాలు ఆరోగ్య బీమా ద్వారా జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అతని కుటుంబానికి అండగా 40 వేల 700 రూపాయలు చెక్కును జనసేన పార్టీతరపున అందించారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు ఈరోజు ఒక కార్యకర్త కుటుంబానికి అండగా ఉందని, కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆంధ్ర రాష్ట్ర పునర్ నిర్మాణానికి నిత్యం పాటుపడుతున్న జనసేన పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య పట్టణ జనరల్ సెక్రెటరీ వెంకటపతి నాయుడు మండల జనరల్ సెక్రెటరీ గోరంట్ల నాగయ్య. చిరంజీవి ఫ్యాన్స్ సీనియర్ అభిమాని నాగప్ప, మండల కార్యదర్శి మిద్దె ఓబులేష్, ఉబిచర్ల హసేన్, ధనుంజయ, కార్తీక్, మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్, అఖండ భాష గుంతకల్ నాయకులు గాజుల రాఘవేంద్ర కసాపురం నంద, సుబ్బయ్య కథల వీధి అంజి, కృష్ణ, పార్ష, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్,అదనపు వ్యాట్,రోడ్డు సెస్సు ఎందుకు

వేంపల్లి. సూర్య వాస్తవం

పెట్రోల్,డీజల్ ధరలు అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్ర ప్రదేశ్ లోనే అధికం డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ దేశం లోని ఉత్తర రాష్ట్రాలకంటే మన రాష్ట్రం లోనే డీజల్ పెట్రోల్, ధరలు అధికంగా ఉన్నాయని కేంద్రపాలిత ప్రాంతాల కంటే ఆంధ్ర ప్రదేశ్ లోనే ఎక్కువగా వుండడం శోచనీయమని ముఖ్యంగా మన పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక,తమిళనాడు, తెలంగాణ కంటే మన రాష్ట్రం లో ఎక్కువని రాజ్య సభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్,అదనపు వ్యాట్,రోడ్డు సెస్సు యిందుకు కారణాలన్నారు. పెట్రోల్ మీద వ్యాట్ కర్ణాటకలో 25.92 శాతం,తమిళనాడులో 13 శాతం కాగా ఆంధ్ర ప్రదేశ్ లో 31 శాతం.



డీజల్ మీద వ్యాట్ కర్ణాటకలో 14.34 శాతం,తమిళనాడులో 11 శాతం కాగా ఆంధ్ర ప్రదేశ్ లో 22.5 శాతం.వ్యాట్ శాతం అధికంగా వుండడ మే కాక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్, డీజిల్ మీద నాలుగు రూపాయలు అదనపు వ్యాట్,1 రూపాయి రోడ్డు సెస్ విధిస్తోంది.ఈ మూడింటి కారణంగా తడిసి మోపెడయినట్లు పెట్రోల్,డీజల్ ధరలు పెరిగాయన్నారు. లీటర్ పెట్రోల్ మన రాష్ట్రంలో కర్నాటక కంటే రు 10.43 పైసలు,తమిళనాడు కంటే రు 9.60 పైసలు ఎక్కువ.లీటర్ డీజల్ మన రాష్ట్రం లో కర్నాటక కంటే రూపాయలు 12 తమిళనాడు కంటే 6 రూపాయలు ఎక్కువ అన్నారు.పెట్రోల్,డీజల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న కారణంగా వాహన దారులు ఆర్థికంగా ఇబ్బంధింపదుతున్నారని తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్లు.ఒకటి పెట్రోల్,డీజల్ మీద 5 శాతం వ్యాట్ తగ్గించాలి.రెండు అదనపు వ్యాట్ ను రద్దు చేయాలి. మూడు రోడ్డు సెస్సును ఉపసంహరించుకోవాలనీ మీడియా ద్వారా ప్రభుత్వానికి కోరారు

## కార్గిల్ అమర వీరుల సేవలు మరువలేము

### ఎస్సై వెంకటప్రసాద్

గాలివీడు సూర్య న్యూస్:

అనునిత్యం దేశసరిహద్దులో తమ ప్రాణాలను అడ్డుపెట్టి సార్వభౌమత్వాన్ని కాపాడుతూ ముష్కరుల దాడిలో మృతి చెందిన అమరవీరుల సేవలను మరువరానిదని గాలివీడు ఎస్సై వెంకటప్రసాద్ పేర్కొన్నారు,శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా గౌతమ్ పాఠశాల విద్యార్థులతో కలిసి గాలివీడు బస్టాండ్ ఆవరణంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు




వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం తమ ప్రాణాలను అడ్డుపెట్టి విపత్కర పరిస్థితులను కూడా లెక్కచేయకుండా సేవ చేస్తూ సైనికులు దేశప్రజలను కాపాడుతున్నారన్నారు. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో అత్యంత కీలకమైన కార్గిల్ సెక్టార్ ప్రాంతంలో సైనికులు కాపల కాస్తూ దేశాన్ని రక్షిస్తున్నారన్నారు. సార్వభౌమాధికారం కలిగిన ఆ ప్రాంతాన్ని శాంతి ముసుగులో ముష్కరులు చేజిక్కించుకున్నారని దీంతో మన జవాన్లు దాదాపు 3 నెలల పాటు విరోచితంగా పోరాడి శత్రువులను మట్టికర్పించారని గుర్తు చేశారు.ఇందులో ఐదువందల మంది సైనికులు వీరమరణం పొందారని విచారం వ్యక్తం చేశారు.వారి త్యాగానికి ప్రతిఫలమే కార్గిల్ గడ్డపై మన జాతీయ పతాకం రెపరెపలాడుతుందన్నారు. అలాంటి వీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ నిర్వహించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో గౌతమ్ పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మానుయేల్, సైజు థామస్, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయండి

రైల్వే కోడూరు సూర్య వాస్తవం.

హౌరైల్వే కోడూరు పట్టణంలో ప్రధాన రహదారిలో రోడ్డు గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఆగమ్య గోచరంగా తయారయ్యింది.స్థానిక పట్టణంలోని ప్రధాన రహదారిలో గల లవ థియేటర్ వద్ద సిమెంటు రోడ్డు కృంగి పోవడంతో వాహనదారులు, బైకులు ప్రయాణికులు చాలా దుర్భరహౌ



హౌసమస్యలను రైల్వే కోడూరు ప్రజలు ఎదుర్కొంటున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు విషయంలో పట్టించుకొనే వారు లేరని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఆ రోడ్డులో ప్రయాణించాలంటే, యాక్సిడెంట్లు జరుగుతాయని బైకులు వాహనదారులు ఆందొళనలుకు గురౌతున్నారు . గతంలో అదే రోడ్డులో యాక్సిడెంట్స్ లు జరిగి యున్నవి.కొంతమంది ఎన్నో సార్లు పిర్యాదులు చేసిన ఎటువంటి చర్యలు చేపట్టలేదని అలాగే సిమెంటు రోడ్డు కృంగినా పట్టించుకునే నాధుడు లేనే లేదని అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారిలో ఉన్న సిమెంటు రోడ్డుకు త్వరితగతిన మరమ్మత్తులు పూర్తి చేయించాలని సంబంధిత, పంచాయతీ అధికారులును స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు భద్రతా చర్యల ఆంక్షలను కఠినతరం చేయాలి..!

### జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప బ్యూరో సూర్యవాస్తవం

ప్రజల ప్రాణ భద్రత కోసం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికా రులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ శివశంకర్ లోతేటి తోపాటు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్, కమిటీ మెంబర్ కన్వీనర్ డిటీసీ మీరా ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని సంబందిత ఇంజనీరింగ్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ వద్ద సిసి కెమేరాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికేడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్ల సౌకర్యార్థం అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వ ర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్



అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. సినిమా థియేటర్లలో లఘు చిత్రాల ద్వారా అవగాహన పెంచాలన్నారు. రహదారులపై ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించివాహనాలు నడిపేవారిని ఎవరు గమనించినా అలాంటి వారి వాహనం నెంబరు కనిపించేలా ఫోటో తీసుకుని.. సిటిజన్ పోలీసింగ్ వాట్సప్ నెంబర్ : 9542800800 కు కంప్లైంట్ చేయాలని కంప్లైంట్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇలా రహదారుల భద్రత కోసం ప్రజల సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, కూడా విసి వై. ఓ. నందన్, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఇ. ప్రభాకర్ రెడ్డి, ఎన్హెచ్ఎఐ పీడి వేణుగోపాల్, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్) ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో, మానవతా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్రగ్స్ కంట్రోల్ ఏడీ కృష్ణకుమార్, విద్యుత్ శాఖల ఎస్.ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్..

### కార్గిల్ అమరవీరులకు ఘన నివాళి

### దేశ రక్షణ ఉత్తమ ఊపిరిగా తమ ప్రాణాలను పణంగా పెట్టి రక్షించుకుంటున్న నా దేశం సైనికులందరికీ నాసలాయి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్

### ప్రపంచానికి భారత్ తెగువ ఎలాంటిదో తెలిసిన రోజు

### సరిహద్దులలో శత్రు సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టించి మన దేశాన్ని కాపాడిన కార్గిల్ వీరులను మరల మరల గుర్తు చేసుకుందాం

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరు లోని వనిపెట్ రోడ్లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్పీ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమి రవి కళ్యాణ్ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని విద్యార్థుల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి పాకిస్తాన్ స్వతంత్రాలను తిప్పి కొట్టి మన దేశాన్ని కాపాడిన సైనికులకు పాదాభివందనం చేస్తూ జై జవాన్ అంటూ భారతీయులందరికీ కార్గిల్ విజయ్ దివాస్ శుభాకాంక్షలు




తెలపడం జరిగింది. దేశం కోసం మరణించిన నా దేశ సైనికులారా మా దేశం కోసం మళ్లీ పుట్టాలి మా వీర జవానులారా దేశ రక్షణే తమ ఊపిరిగా తమ ప్రాణాలను పణంగా పెట్టి రక్షించుకుంటున్న నా దేశ సైనికులు అందరికీ నా సలాం అంటూ దేశం కోసం వీరమరణం పొందిన సైనికులను ఎప్పటికీ మర్చిపోకూడదని వారి జీవిత పాఠాలే మన దేశ రక్షణకు మూల ఆధారాలని ప్రపంచానికి భారత తెగువ ఎలాంటిదో తెలిపిన రోజు అని మా జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని భారత్ ప్రపంచానికి హెచ్చరిక పంపిన రోజు ఇది సియాచిన్ గ్లేసియార్ ఆక్రమణ కోసం చొరబడిన ఫాక్ సైన్యాన్ని ఆర్మీ తరిమికొట్టింది. 1999 మే 9 నుంచి జూలై 26 మధ్య సాగిన కార్గిల్ యుద్ధంలో 527 మంది భారతీయ జవాన్లు అమరులయ్యారు. యుద్ధభూమి వాతావరణం పాపు అనుకూలంగా ఉన్న భారత్ తిరిగి ఆక్రమణలను గురైన ప్రాంతాన్ని దక్కించుకోవడం మన జవాన్ల పరాక్రమానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చుకార్గిల్ యుద్ధంలో పోరాడిన సైనికుల గౌరవార్థం ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటారు. ఈ రోజును భారతదేశం అంతటా మరియు జాతీయ రాజధాని న్యూఢిల్లీలో జరుపుకుంటారు, ఇక్కడ భారత ప్రధానిహౌప్రతి సంవత్సరంహౌఇండియా గేట్హౌద్దహౌఅమర్ జవాన్ జ్యోతి వద్ద సైనికులకునివాళులర్పిస్తారు.హౌభారత సాయుధ దళాలహౌవీరాళాలను స్మరించుకునేందుకు దేశవ్యాప్తంగా కూడా కార్యక్రమాలు నిర్వహించబడతాయి.కార్గిల్ వార్ మెమోరియల్ ద్రాస్ వద్ద ఆపరేషన్ విజయ్ గురించి.

1971 నాటి ఇండో-పాకిస్తానీ యుద్ధంహౌరువాతహౌరెండు పొరుగు దేశాల సైనిక దళాలతో సాపేక్షంగా చాలా తక్కువ ప్రత్యక్ష సాయుధ పోరాటాలు జరిగాయి -హౌట్టుపక్కల పర్వతాలపై సైనిక ఔట్పోస్టలను ఏర్పాటు చేయడం ద్వారాహౌయాచిన్ గ్లేసియర్నుహౌయంత్రించడానికి రెండు దేశాల ప్రయత్నాలను తట్టుకోలేక పోయింది. గట్లు మరియు 1980లలో ఫలితంగా సైనిక వాగ్వివాదాలు. అయితే 1990వదశకంలో,హౌకాశ్మీర్లోహౌవేర్పాటువాద కార్యకలాపాల కారణంగా ఉద్రిక్తత మరియు సంఘర్షణలుహౌరగడం , అలాగే 1998లో రెండు దేశాలు అణు పరీక్షలను నిర్వహించడం వంటివి యుద్ధ వాతావరణానికి దారితీశాయిహౌఈ పరిస్థితిలో,హౌశ్మీర్ వివాదానికిహౌంతియుత మరియు ద్వైపాక్షిక పరిష్కారాన్ని అందిస్తామని హామీ ఇస్తూ, ఫిబ్రవరి 1999లోహౌహౌహోర్,డిక్లరేషన్పైహౌరెండు దేశాలు సంతకం చేశాయి . 1998-1999 చలికాలంలో, పాకిస్తానీ సాయుధ దళాలలోని కొన్ని అంశాలు రహస్యంగా శిక్షణనిచ్చి, పాకిస్తానీ దళాలను మరియు పారామిలిటరీ బలగాలను నియంత్రణ రేఖ లోని భారత భూభాగంలోకి పంపాయి. ఈ చొరబాటుకు "ఆపరేషన్ బద్రీ" అనే కోడ్ పేరు పెట్టారు. పాకిస్తాన్ చొరబాటు యొక్క లక్ష్యం కాశ్మీర్ మరియుహౌ లడఖ్హౌ మధ్య సంబంధాన్నితెంచుకోవడంహౌరియు సియాచిన్ హిమానీనదం నుండి భారత బలగాలను ఉపసంహరించుకోవడం, తద్వారా విస్తృతహౌ కాశ్మీర్ వివాదాన్నిహౌరిష్కరించేందుకు భారతదేశం చర్చలు జరపవలసి వచ్చింది . ఈ ప్రాంతంలో ఏదైనా ఉద్రిక్తత ఏర్పడితేహౌకాశ్మీర్ సమస్యనుహౌఅంతర్జాతీయం చేస్తుందని , త్వరితగతిన పరిష్కారానికి సహాయం చేస్తుందని కూడా పాకిస్థాన్ విశ్వసించింది. చురుకైన పాత్రను పోషించడం ద్వారా భారతదేశంలోని కాశ్మీర్ రాష్ట్రంలో దశాబ్దాల తిరుగుబాటు యొక్క ధైర్యాన్ని పెంచడం మరొక లక్ష్యం కావచ్చు.

ప్రారంభంలో, చొరబాటు యొక్క స్వభావం మరియు పరిధి గురించి తక్కువ అవగాహనతో, ఆ ప్రాంతంలోని భారత దళాలు చొరబాటుదారులను జిహాదీలుగా భావించి, కొద్ది రోజుల్లో వారిని తరిమివేస్తామని ప్రకటించారు. వెంబడి ఇతర చోట్ల చొరబాటును కనుగొనడం, చొరబాటుదారులు ఉపయోగించిన వ్యూహాలలో తేడాతో పాటు, దాడి ప్రణాళిక చాలా పెద్ద స్థాయిలో ఉందని భారత సైన్యం గ్రహించడానికి కారణమైంది. ప్రవేశం ద్వారా స్వాధీనం చేసుకున్న మొత్తం ప్రాంతం సాధారణంగా 130 కిమీహౌహౌ200 కిమీహౌమధ్య అంగీకరించబడుతుందిహౌ భారత ప్రభుత్వం 200,000 మంది భారత సైనికులతో కూడిన ఆపరేషన్ విజయ్తో ప్రతిస్పందించింది. జూలై 26, 1999న పాకిస్తాన్ ఆర్మీ దళాలను వారి ఆక్రమిత స్థానాల నుండి బహిష్కరించడంతో యుద్ధం అధికారికంగా ముగిసింది, తద్వారా దీనిని కార్గిల్ విజయ్ దివస్గా గుర్తించారు. ఈ యుద్ధంలో భారత సాయుధ బలగాలకు చెందిన 527 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. సరిహద్దుల్లో శత్రు సైన్యాన్ని ముక్కు తిప్పలు పెట్టించి మన దేశాన్ని కాపాడిన కార్గిల్ వీరులను మరల మరల గుర్తు చేసుకుందాం మనమందరం అంటూ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలశివ కళాశాల లెక్చరర్లు వేణుగోపాల్ నాయక్, చంద్ర, విజయ్ కుమార్,శేఖర్, గంగులయ్య, విష్ణు ,మహబూబ్ బాషా, ప్రసాద్ రెడ్డి ,నవీన్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ ఉమారాణి సొంత జిల్లాకు బదిలీ..!

దువ్వూరు, సూర్య వాస్తవం:

గత సాధారణ ఎన్నికల సందర్భంగా బదిలీపై వచ్చిన ఉమారాణి శుక్రవారం వైయస్సార్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావడంతో నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఇన్చార్జి తహసిల్దార్ గా డిప్యూటీ తహసిల్దార్ అలీ




ఖాన్ నియమించినట్లు తాత్కాలికంగా ఆర్డర్ వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉమారాణి మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి దువ్వూరు తాహసిల్దార్ గా పని చేస్తూ అటు రైతులు, ప్రజలు, ఉద్యోగస్తులతో కలిసిమెలిసి పనిచేశానని అందరూ తన మీద అభిమానం చూపారని అందరికీ కృతజ్ఞతలు ఆమె తెలియజేశారు.

## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

### ఏఎఫ్ఎయూ ఇన్చార్జి వీసీ ఆచార్య జీ. విశ్వనాథ కుమార్

కడప బ్యూరో సూర్యవాస్తవం

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యా



లయానికి అను బంధంగా నిర్వహిస్తున్న విశ్వవి ద్యాలయ వసతి గృహాన్ని, 3డీ ల్యాబ్ ను ఏఎఫ్ఎయూ ఇంచార్జి వైస్ చాన్స లర్ ఆచార్య జీ. విశ్వనాథ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం సమయంలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారంను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం అందుతున్న స్థితిగతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఆచార్య జీ.విశ్వనాథ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంతో పాటు పరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయాలని ఆదేశించారు. వంట చేయడంలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వంటశాల, స్టోర్ రూం తదితర గదులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. హాస్టల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ విద్యానంద్, పాల్గొన్నారు.

## కూరగాయలతో అమ్మవారి అలంకరణ

### - పెద్ద ఎత్తున భక్తులు దర్శనం



దువ్వూరు, సూర్య వాస్తవం : అమ్మవారిని ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులోని అమ్మవారి శాలలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవిని కూరగాయలతో ఘనంగా అలంకరించారు. శుక్రవారం వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి మహిళా మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దువ్వూరు మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో ఆయురారోగ్యాలతో తూలనాడుతూ ఉండాలని పూజలు చేసి ఆకాంక్షించారు. వివిధ రకాల కూరగాయలతో, పండ్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించినారు. ప్రజలు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజించారు.

## రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ

### వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి.

సిద్దవటం సూర్యవాస్తవం

సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేటలో శుక్రవారం వ్యవసాయ కంచాలకులు నాగరాజు రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని, పలు పంటలపై రైతులకు సలహాలు, సూచనలు అందించాలని, విధి నిర్వహణ పట్ల అలసత్వం చూపితే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అలాగే సిద్దవటంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర పురుగుల మందుల షాపును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంతేగాక కొమ్మనాయుని పల్లి గ్రామంలో ముగ్గురు రైతులు సాగుచేసిన చామంతి పంటను పరిశీలించారు. పంటలో రసం పీల్చు పురుగు ఉధృతి వల్ల ఆకు ముడతను గమనించామని, అలాగే పసుపు పంట, వరి నారు మళ్లను పరిశీలించామన్నారు . చామంతిలో ఆకు ముడత నివారణకు జిగురు పూసిన పసుపు, తెలుపు పల్లాలు, వేప గింజల కాషాయం వాడాలని రైతులకు సూచించామని ఆయన తెలిపారు.



## కుప్పం గంగమ్మతల్లిని దర్శించుకున్న నారా భువనేశ్వరి

కుప్పం (చిత్తూరు జిల్లా)

నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం ఉదయం కుప్పం



పట్టణంలోని గంగమ్మను దర్శించుకున్నారు. గంగమ్మ ఆలయానికి వెళ్లిన భువనేశ్వరికి ఆ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గంగమ్మ దర్శనం అనంతరం అర్చకులు ఆమెకు హారతి, తీర్థ, ప్రసాదాలతో పాటు అమ్మవారి శేష వస్త్రాన్ని, అందించారు. కాగా భువనమ్మ రాకతో గంగమ్మ దేవాలయం వద్ద జాతర వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు నేతలు సత్యేంద్ర శేఖర్, దాము, రాజ్ కుమార్, గోపీనాథ్, జాకీర్, కణ్ణన్,ఇతర నేతలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు.

బంగారుపాలెం సూర్య వాస్తవం:

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలో డెంగ్యూ జ్వరాలు డయేరియా ప్రబలకుండా వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు కోఆర్డినేషన్ తో పనిచేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ లోహిత్ చెంగల్ రాయన్ శుక్రవారం తెలిపారు. మండలంలో ఎవరైనా జ్వరమని క్షేత్రస్థాయిలో తెలిస్తే ఏఎన్ఎంలు ఎమ్మెల్ హెచ్‌పిలు ఆశాలు వెంటనే రాపిడ్ టెస్టులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చేయాలని అశ్రద్ధ చేయకూడదని ఏఎన్ఎం లకు





తగు సూచనలు తెలియజేశారు. గ్రామ కార్యదర్శులు వైద్య సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో అందుబాటులో ఉండాలని తెలియజేశారు. జిల్లా మలేరియా ఆఫీస్ నుండి అదనపు మలేరియా అధికారి రామచంద్రారెడ్డి సబ్ యూనిట్ అధికారి పీరూ సాహెబ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ లోకేష్, ఎంపిహెచ్ ఈఓ రమేష్ బాబు, సూపర్వైజర్ హరి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు ఎమ్మెల్ హెచ్పీలు ఆశాలు హాజరయ్యారు.

## మదనపల్లి లో ఘనంగా నిర్వహించిన "కార్గిల్ విజయ్ దివస్"

మదనపల్లి, జులై 26 (సూర్య వాస్తవం )

మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి మిట్స్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (యన్.సి.సి) మరియు యెన్.యెన్.ఎస్ వారు "కార్గిల్ విజయ్ దివాస్ " ను ఘనంగా నిర్వహించారు. ఈ కారక్రమంలో కళాశాల అడ్వైసర్ ఆర్ %డ% డి డాక్టర్ తులసీరామ్ నాయుడు మాట్లాడుతూ మే–జులై 1999 లో కార్గిల్ డిస్ట్రిక్, కాశ్మీర్ లో భారత్–పాకిస్థాన్ మధ్య జరిగిన నాలుగో భీకర సంగ్రామంలో పాకిస్థాన్ ఆక్రమించు కున్న టైగర్ హిల్స్ ను స్వాధీన పరుచుకొని భారత దేశ ఔన్నత్యాన్ని మరియు దేశం యొక్క కీర్తి పతాకాన్ని ఎగరవేసి ప్రపంచ దేశాలకు భారత దేశ సైనిక సత్తాను తెలియజేసిన భారత త్రివిధ దళాలకు శిరస్సు వంచి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో యన్.సి.సి క్యాడెట్స్ కు కార్గిల్ యుద్ధం జరగడానికి కారణాలు మరియు తదనంతర పరిస్థుతలను వివరించుతూ అందులో వీరోచితంగా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి దేశ సమ్యగ్రతను కాపాడిన కెప్టెన్ విక్రమ్ బాత్రా సేవలను కొనియాడుతూ భారత సైన్యంలో అత్యున్నత పురస్కారంమైన పరమవీర చక్ర గ్రహీతగా అభినందించారు. దేశ సమైగ్రతను కాపాడటంలో మిట్స్ యన్.సి.సి క్యాడెట్స్ ను దేశ త్రివిద దళాలలో తమవంతు సాంకేతిక పరిఘనని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత దేశానికీ తమ ప్రాణాలని సైతం అర్పించిన యుద్ధ వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ యన్.నవీన్ కుమార్, యెన్.యెన్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు మరియు యెన్.సి.సి. క్యాడెట్స్ పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటైన స్కిల్ డెవలప్మెంట్ ప్రారంభించిన భువనేశ్వరి

### కుప్పం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన భువనమ్మ
### ట్రస్టు ద్వారా అందిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరిన భువనేశ్వరి

కుప్పం జూలై 26 సూర్య వాస్తవం

కుప్పం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. శుక్రవారం ఆమె కుప్పం పట్టణంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తొలిత ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మాట్లాడుతూమహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్ ద్వారా సాయం చేసేందుకు భువనమ్మ సిద్ధంగా ఉన్నారన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేయబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎవరు కష్టాల్లో ఉన్నా నేనున్నాంటూ ఎన్టీఆర్ ట్రస్టు నుండి ఎంతో మందిని భువనమ్మ ఆదుకున్నారని ఆయన తెలిపారు.



రానున్న కాలంలో కుప్పంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం చంద్రబాబు అనేక చర్యలు తీసుకోబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముఖ్యంగా రాజకీయాలను శాసించే స్థాయికి మహిళలు ఎదిగారని, దీనికి కారణం నందమూరి తారకరామారావు అన్నారు.

సమాజంలో సగం ఉన్న మహిళలకు అవకాశాలు ఎందుకు ఇవ్వకూడదు, వారిని ఎందుకు ముందుకు తీసుకెళ్లకూడదు అని ఎన్టీఆర్ ఆలోచించి ఆస్తిలో సగం హక్కును కల్పించారని ఆయన అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి మాట్లాడుతూతిరుపతిలో మహిళలకు ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేశారని, రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు కల్పించారని, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలని, అభివృద్ధి చెందాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని చంద్రబాబు ఆలోచించి మహిళలకు అనేక పథకాలను తెచ్చారని చెప్పారు. మా ఇంట్లో నా తండ్రి మాత్రమే కాదు చంద్రబాబు కూడా మహిళల గురించి ఆలోచించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ 9శాతం మహిళలకు రిజర్వేషన్ ఇస్తే, దాన్ని చంద్రబాబు 33శాతానికి పెంచారు. మహిళలకు 33శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ కు పెంచారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డ్వాక్రా సంఘాలు ప్రారంభించారని ఆమె అన్నారు. దీపం పథకం ద్వారా మహిళలు కట్టెల పొయ్యిలపై వంట చేయకుండా గ్యాస్ పొయ్యిలు ఉచితంగా అందించారని, ఈ ప్రభుత్వంలో మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నారని ఆమె తెలిపారు. దళిత మహిళ ప్రతిభా భారతిని దేశ చరిత్రలో మొదటిసారిగా అసెంబ్లీ స్పీకర్ గా చేశారని పేదల కోసం లక్షలాది ఇళ్లను కట్టించి, వాటిని మహిళల పేరుమీద ఇచ్చింది టిడిపి అని ఆమె అన్నారు. చేతి పనులు చేసే మహిళల గురించి ఆలోచించి వారికి అవసరమైన పథకాలను తెచ్చారని, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆమె మీడియాకు తెలిపారు. 20ఏళ్లుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు విద్య, బ్లడ్ బ్యాంక్, హెల్త్ క్యాంపులను ముందుకు తీసుకెళుతున్నామని ఆమె చెప్పారు. విశాఖ, హైదరాబాద్, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు నడుపుతున్నామన్నారు. 24గంటలు ఈ బ్లడ్ బ్యాంకులు తెరిచేఉంటాయని, రాజమండ్రిలో ఈనెలలోనే బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గండిపేటలో ఎన్టీఆర్ స్కూల్, జూనియర్ కాలేజీ, మహిళల డిగ్రీ కాలేజీ నడుపుతున్నట్లు చెప్పారు. దీని ద్వారా వచ్చిన ఆదాయంతో చల్లపల్లిలో పేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని చల్లపల్లి స్కూలులో 6,500మంది విద్యార్థులు చదువుకుని బయటకు వెళ్లారని ఆమె తెలిపారు. మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. హెరిటేజ్ సంస్థ బాధ్యతలను చంద్రబాబు నాకు అప్పజెప్పే సమయానికి నాకు ఏమీ తెలియదు. కానీ అధైర్యపడకుండా పని నేర్చుకుని నేను ముందుకు వెళుతున్నాను. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు. ఈ నమ్మకాన్ని మహిళలు ఎప్పుడూ కోల్పోకూడదన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఇతర కార్యక్రమాలు గురించి ఆలోచిస్తున్నామని, కుప్పంలో వినూత్నంగా మహిళలకు ఇంకేమి చేయగలుగుతామో ఆలోచించి మరిన్ని కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఏం చేస్తే వారికి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు దొరుకుతాయో ఆలోచించి ముందుకు వెళ్తామన్నారు. ఎన్టీఆర్ ట్రస్టుకు అనేక మంది దాతలు ఉన్నారు. వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు, ఎన్టీఆర్ ట్రస్టును ముందుకు తీసుకెళుతున్న ట్రస్టు టీమ్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఏ కష్టం ఉందని కబురుపెట్టినా ఎన్టీఆర్ ట్రస్టు వలంటీర్లు ఎక్కడికైనావచ్చేస్తున్నారని. వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మీడియా మిత్రులకు నా ప్రత్యేక ధన్యవాదాలు ట్రస్టు చేసే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి బలంగా తీసుకెళుతున్నారు. క ు ం ప ్ ప ం ప్రజలందరికీ నా నమస్కారాలంటూ భువనేశ్వరి మీడియా సమావేశంలో అన్నారు. అనంత రం ఎన్టీఆర్ ట్రస్టు సీఈవో రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ స్త్రీ శక్తి, మహిళ సాధికారత కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు నా నమస్కారాలుఎన్నికలకు ముందు భువనమ్మ కుప్పం మహిళలకు మహిళా సాధికారతపై శ్రద్ధ పెడతానని హామీ ఇచ్చారు. ఈ మేరకు నన్ను ముందుగానే ఇక్కడికి పంపి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోమన్నారు. 1997లో ఎన్టీఆర్ ట్రస్టును చంద్రబాబు స్థాపించారని ఆయన అన్నారు. విద్య, ఆరోగ్యం, సాధికారత, విపత్తు నిర్వహణ సాయం, కోవిడ్ కష్ట సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగించామని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో భువనమ్మ ఆధ్వర్యంలో 13,124 వైద్య శిబిరాలు ద్వారా2,51,672 మంది పేదలకు వైద్యం అందించామని చెప్పారు. ఏజెన్సీ ఏరియాల్లో గిరిజనుల సంక్షేమం కోసం ట్రస్టు ద్వారా సంజీవని ఆరోగ్య కేంద్రాలతో పాటు ఆరోగ్య రథాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే చిత్తూరుజిల్లా కుప్పం, గుంటూరుజిల్లా మంగళగిరి, సత్యసాయిజిల్లా హిందూపురంలో ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రథాలు ప్రారంభించామని ఆయన వెల్లడించారు. సంజీవని క్లినిక్ ద్వారా నేటికి 1,00,499 కుటుంబాలు లబ్ధి పొందాయని. అదేవిధంగా ఆరోగ్య రథం ద్వారా 49,615 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా హైదరాబాద్, తిరుపతి, విశాఖలో రక్తనిధి కేంద్రాలు నిర్వహిస్తున్నామని. వీటి ద్వారా నేటికి 8,11,000మంది ప్రాణాలను కాపాడగలిగామన్నారు. త్వరలోనే రాజమండ్రిలో కూడా రక్తనిధికేంద్రాన్నిప్రారంభించబోతున్నామని ఆయన చెప్పారు. తలాసేమియా అనే వ్యాధితో కొంత మంది పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. వీరికి ప్రతి నెల రక్తం మార్చాలి. 180మంది తలాసేమియా వ్యాధితో ఇబ్బందులు పడే వారికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా రక్తాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఉచితంగా వారికి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. పేద పిల్లలు, అనాథలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలని చల్లపల్లి, హైదరాబాద్ లో స్కూళ్లు నడుపుతున్నామన్నారు.

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, పాగోలులో 400మంది అనాథ పిల్లలు చదువుతున్నారు. వీరికి ఉచిత విద్య అందిస్తున్నాం. ఈ స్కూల్లో చదువుకున్న విద్యార్థులకు స్టేట్ 3వ ర్యాంకు వచ్చింది. చల్లపల్లి స్కూల్ లో 19,308 మందికి ఇప్పటి వరకు ఉచిత విద్య అందించాం, ఇతర కళాశాలలో 1672మందికి ఉచిత విద్యను అందించాం.

4,255 మంది పేద ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ద్వారా రూ.3.44కోట్లు అందించామన్నారు.

2016 నుండి ఇప్పటి వరకు 275మంది బాలికలకు రూ.2,16,60,000 స్కాలర్ షిప్ ల రూపంలో అందించాం. 7,345 మంది యువతి, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి 2,500పైగా ఉద్యోగాలు కల్పించాం. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రూ.4కోట్లు ఆర్థిక సహాయం అందించాం.

మహిళ స్వయం ఉపాధి ద్వారా మహిళలు స్వయంగా ఎదిగేందుకు భువనమ్మ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు కుప్పంలో 65మంది ఉచితంగా శిక్షణ తీసుకున్నారు.

ఎన్టీఆర్ ట్రస్టులో శిక్షణ తీసుకున్న మహిళలను ఓ కోపరేటివ్ సొసైటీ లా ఏర్పాటు చేసి, కంపెనీలతో మాట్లాడి, వర్కు ఆర్డర్లు తెచ్చి, జీవన విధానాలు పెంచాలని చూస్తున్నామన్నారు. కుప్పంలో నీటి




సదుపాయం కోసం ఎన్టీఆర్ సుజల నీటి ప్లాంటులు ఏర్పాటు చేశామని, మరిన్ని రానున్న కాలంలో ఏర్పాటు చేస్తామని, రెండు తెలుగు రాష్ట్రాల్లో 3 క్లస్టర్ పాయింట్లు, 41 స్వతంత్ర ప్లాంట్లను నెలకొల్పామన్నారు.

ఎన్టీఆర్ సుజల ప్లాంట్ల ద్వారా 5లక్షల మందికి సురక్షిత మంచినీరు అందుతోందన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఏపీ, తెలంగాణలో ఇప్పటి వరకు 20లక్షల మందిని ఆదుకున్నామని ఆయన అన్నారు. 2013లో ఉత్తరాఖండ్ వరదల సమయంలో 510మందికి, పైలాన్ తుఫాను వచ్చినప్పుడు ఏపీలో 17వేల మందికి సాయం అందించడంతో పాటు పునరావాసం కల్పించింది ఎన్టీఆర్ ట్రస్టు. 2014లో హుద్ హుద్ తుఫాను సమయంలో 50వేల మందికి పైగా బాధితులకు మందులు, మజ్జిగ, పాలు, తాగునీరు అందించాం. 2016 సెప్టెంబర్ లో హైదరాబాద్ లో వరదలు వస్తే 10 బస్తీల్లోని 5వేల మందికి సాయం అందించాం. మహబూబ్ నగర్, కర్నూలులో వరదలు సంభవించినప్పుడు 54 వైద్య బృందాలను పంపించి వైద్య శిబిరాలను నిర్వహించి, రూ.15కోట్ల విలువైన బియ్యం, మందులు, వస్త్రాలు, స్కూలు బ్యాగులు, దుప్పట్లను వరద బాధితులకు అందించాం. కేరళ వరద బాధితుల పిల్లలకు రూ.20లక్షల విలువైన నోట్ పుస్తకాలు, మందులు అందించాం. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 48 కుటుంబాలకు రూ.48లక్షలు అందించాం.

కోవిడ్, ఇతర విపత్తుల సమయంలో కష్టాల్లో ఉన్న 20వేల కుటుంబాలకు ఆహారం, కూరగాయలు, మందుబిళ్లలు, ఆక్సిజన్ ప్లాంట్లు వగైరా ఇచ్చాం. కుప్పంలో కరోనా సమయంలో రాష్ట్రంలో కుప్పం, టెక్కలిలో రూ.1.50కోట్లు వ్యయంతో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఇలా చేయలేదని రూ.2లక్షల మాస్కులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీసి రాష్ట్ర ప్రజలకు కరోనా పేషెంట్లతో డాక్టర్లు మాట్లాడి, మంచి వైద్య సేవలు అందించేలా అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ఇంటి వద్దకే పేషెంట్లకు మందులు సరఫరా చేశాం. న్యూట్రిఫుల్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాం. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా కుప్పంలో కూడా ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు పొందుతున్నారు.

రానున్న కాలంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నారా భువనేశ్వరి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

**లబ్ధిదారుల స్పందన:**

**నందిని, కుట్టు మిషన్ లబ్ధిదారురాలు:**

మా లాంటి వారికి ఇలాంటి శిక్షణ ఇచ్చి, మా కాళ్లపై మేము నిలబడేలా చేసిన భువనమ్మకు ధన్యవాదాలు. ఇది మా కుటుంబానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది

**భువనమ్మ:**

అత్యవసర పరిస్థితుల్లో కుట్టు మిషన్ ను కొంత మంది అమ్ముకుంటున్నారని నా దృష్టికి వచ్చింది. దయచేసి ఇకపై ఎవరూ ఇలా అమ్ముకోవద్దు

**ఆదెమ్మ, గుడిపల్లి మండలం:**

నేను కూరగాయలు అమ్ముకుంటూ జీవిస్తున్నాను. రోడ్డు ప్రక్కన పరదాలు పరిచి కూరగాయలు అమ్ముకునేదాన్ని. నాకు తోపుడు బండి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఈ బండిపై పండ్లు, కూరగాయలు, పూలు అమ్ముకుంటాను.

**పద్మలత, కుప్పం, టిఫిన్ బండి లబ్ధిదారురాలు:**

ప్రస్తుతం చిన్న పాకలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్నాను. కానీ ఈ బండి ఇవ్వడం ద్వారా వ్యాపారం మంచిగా సాగే ప్రదేశంలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటాను. మా కుటుంబానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిలా ఉండగా కుట్టు మిషన్లు, కూరగాయల బండ్లు అందుకున్నవారు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిన ఈ చిన్ని సహాయంతో తాము ఆత్మ గౌరవంతోబతుకుతామన్నారు. కాగా 31 కుట్టు మిషన్లు, 11 టిఫిన్ బండ్లు, 15 తోపుడు బండ్లను లబ్ధిదారులకు నారా భువనేశ్వరి శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం తెలుగుదేశం పార్టీ నేతలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టరేట్ ఫైళ్ళ దగ్ధం కేసు విచారణ వేగవంతం..

జిల్లాలో 2.16లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ అయ్యాయి

కొంతమంది కార్యాలయ సిబ్బందిపై అనుమానాలు..

.ఏడు మందిని విచారిస్తున్నాం

.మంటల్లో దగ్ధమైన ఫైళ్లను రికవరీ చేస్తాం..

.ఫోరెన్సిక్ నివేదిక తర్వాత దోషులను పట్టుకుంటాం..

–రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియా....

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:

మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన ఫైళ్ళ దగ్ధం కేసులో విచారణ కొనసాగుతోంది.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2.16 లక్షల యకరాలు ఫ్రీజ్ అయ్యాయని రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియా తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం భూ బాధితుల నుంచి రెండవ రోజు సిసోడియా అర్జీలను స్వీకరించి సబ్ కలెక్టర్ కు అందజేశారు. బాధితుల అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కలెక్టరేట్ లో ఫైళ్ల దగ్ధం కేసులో కొంతమంది కార్యాలయ సిబ్బంది పై అనుమానం ఉందన్నారు. వీరిపై శాఖా పరమైన చర్యలు తీసుకుని సస్పెన్షన్ చేయాల్సి వస్తుందన్నారు. మరి కొందరిని అరెస్టుచేసే అవకాశం ఉందన్నారు. భూ కుంభకోణాల్లో ఎక్కువగా ప్రమేయం ఉన్న రైస్ మిల్ మాధవరెడ్డి పరారీలో ఉన్నాడని, అతని కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల పరిధిలో గత 20 ఏళ్లుగా 2.16 లక్షల ఎకరాలు ఫ్రీ హెూల్డ్ అయ్యాయని, అందులో 4,400 ఎకరాలు రిజిస్ట్రేషన్ కూడా జరిగిపోయినట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో నివేదికలు తెప్పించుకొని వాటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సిన చర్యలు చేపడతామన్నారు. కార్యాలయం లో సుమారు 2,400 ఫైళ్లు దగ్ధమైనట్లు గుర్తించామని వాటిని రికవరీ చేస్తామన్నారు. తన వద్దకు వచ్చిన అర్జీలను పరిశీలించగా.. దౌర్జన్యంగా ఆక్రమించుకున్న భూములు, డీకేటి భూముల రిజిస్ట్రేషన్లు వంటివి వచ్చాయని వాటిని సెక్షన్ 145 ప్రకారం బాధితులకు అప్పగించే ప్రయత్నం చేస్తామన్నారు. ఇంకా ఎవరైనా దౌర్జన్యాలకు దిగితే పోలీస్ ప్రొటెక్షన్ కూడా కల్పిస్తామన్నారు. కోర్టులో ఉన్న భూ కేసులను కోర్టు పరిధిలోనే న్యాయం జరుగు తుందని తెలిపారు. గురువారం ఒక్కరోజే తమకు 400అర్జీలు వచ్చాయని వాటిలో ప్రతి ఒక్క అర్జని పరిశీలించి ఖచ్చితంగా బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఇక ఫైళ్ళ దగ్ధం కేసులో ఫోరెన్సిక్ నివేదిక అనంతరం కెమికల్ ఉపయోగించడం వల్ల అంత మంటలు వచ్చాయా.. మరే రకమైన ద్రవ పదార్థాలు వాడారా అన్న నిజానిజాలు తెలుస్తాయని, ఆ తరువాతనే దోషులను అరెస్ట్ చేస్తామన్నారు. ఇప్పటికే ఏడు మందిని అదుపులోకి తీసుకుని పలు కోణాల్లో విచారిస్తున్నా మన్నారు. నాలుగు పోలీసు బృందాలు అదే పనిలో ఉన్నట్లు చెప్పారు.



## నగదు ఇప్పించి న్యాయం జరిపించాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): తనకు రావాల్సిన నగదు ఇప్పించి న్యాయం జరిపించాలని అన్నదానం లత అనే మహిళ కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె విలేఖరుల సమావేశంలో




మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ గ్రామంలో నివాసం ఉంటున్న తనకు 2005లో మురళీకృష్ణ అనే వ్యక్తితో వివాహం జరిగిందని, అనంతరం వివిధ కారణాలవల్ల వివాహ బంధం రద్దయిందని, 2020వ సంవత్సరంలో స్థానిక ఖాదరాబాద్ గ్రామ వాలంటీర్గా పనిచేస్తున్న వ్యక్తితో పరిచయం ఏర్పడిందని, అతను తనను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి సహజీవనంచేసి 2021 సంవత్సరంలో పెళ్లి చేసుకోమని అడిగినందుకు తనపై దాడిచేసి, చంపడానికి ప్రయత్నించాడని శరీర భాగాలలోని కళ్ళు, పల్లు, తలలో తీవ్ర గాయాలయ్యాయని, అనేక శస్త్ర చికిత్సల అనంతరం ఇప్పుడు కూడా తనకు మరోమూడు ఆపరేషన్లు చేయవలసిన అవసరం ఉందని డాక్టర్లు చెప్పినట్లు, ఆ వాలంటీర్ గతంలో తన దగ్గర తీసుకున్న డబ్బులు దాదాపు నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు తిరిగి చెల్లించాలని కోరగా వాలంటీర్ నిరాకరించాడని, గతి లేని పరిస్థితులలో తాను రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐకు ఫిర్యాదు చేశానని, అయితే ఒక ప్రైవేట్ లాయర్ దగ్గరికి తనను పంపి కేసు బలంగా లేకుండా కేసు తీవ్రత తెలియకుండా కేసు రాసిన క్రమంలో తనకు న్యాయం జరగటం లేదని వాపోయింది. తనకు న్యాయం జరగని పక్షంలో ఆత్మహత్య కైనా సిద్ధమని అది కూడా పోలీసుల సమక్షంలో చేసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నమ్మ, నరసింహులు, రాయలసీమ పరిరక్షణ సమితి కన్వీనర్ ములపాకు ప్రతాపరెడ్డి, తీట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారు కళకు ప్రాధాన్యం ఇస్తారు

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్ అగ్ర హీరో ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. గత నాలుగు రోజులుగా ఆమె తాజా చిత్రం 'ఉలర్ఝ్' సినిమా ప్రమోషన్లో బిజీగా ఉంది. ప్రతి ఇంటర్వ్యూలోనూ తారక్ గురించి ప్రస్తావిస్తోంది. అతని యాక్టింగ్, డాన్స్ గురించి పదేపదే చెబుతోంది. వీరిద్దరూ కలిసి 'దేవర' చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ ఆఖరి దశలో ఉంది. ఈ మేరకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవర సినిమా షూటింగ్ అనుభవాలను షేర్ చేశారు జాన్వీ కపూర్. 'తెలుగువారి పనితీరు నాకు ఎంతో ఇష్టం. వారు కళను, సినిమాను గౌరవిస్తారు వారి వ్యవహారం హుందాగా ఉంటుంది. కథపై నమ్మకంతో పని చేస్తారు. ప్రస్తుతం నేను 'దేవర'లో నటిస్తున్నా. జూనియర్ ఎన్టీఆర్ ఎనర్జిటిక్ హీరో. ఆయన రాగానే సెట్‌కే కళ వస్తుంది. అందరూ ఉత్సాహంగా ఉంటారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో మా ఇద్దరిపై ఓ పాటను చిత్రీకరించారు. తారక్ డాన్స్ వేగాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఎన్టీఆర్ ఒక్క సెకనులో దేన్నైనా నేర్చుకోగలరు. అదే విషయాన్ని నేర్చుకోవడానికి నాకు 10 రోజులు పడుతుంది. ఆయనతో తర్వాత పాట షూటింగ్ కోసం ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నా. దర్శకుడు కొరటాల శివ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. ఏ విషయమైనా సున్నితంగా చెబుతారు. ఆయనతో కలిసి పనిచేయడం ఈజీగా ఉంది' అని అన్నారు. వ్యక్తిగత విషయాల గురించి చెబుతూ 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని నా తల్లిదండ్రులు నేర్పారు. వాళ్లతో పాటు నా ఫ్యాన్స్ నన్ను చూసి గర్వించేలా ఉంటాను. ప్రస్తుతం సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నాను. రిలేషన్ గురించి వెల్లడించే సమయం లేదు. ఇటీవల ఆరోగ్యపరంగా కొంచెం ఇబ్బంది పడ్డాను. ఇప్పుడే కోలుకుంటున్నా' అని జాన్వీ చెప్పారు.






## గ్యాంగ్ మధ్య స్టోరీ .. ధనుష్ రాయన్

నటుడిగా,గాయకుడిగా, దర్శకుడిగా ఆలౌ రౌండర్ అనిపించుకుంటున్న కథానాయకుడు ధనుష్. అందుకే అలవోకగా 49 చిత్రాలు పూర్తి చేశాడు. స్వీయ దర్శకత్వంలో 50వ చిత్రంగా 'రాయన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఒక పేద కుటుంబానికి చెందిన రాయన్ (ధనుష్)కు ఇద్దరు తమ్ముళ్లు (సందీప్‌కిషన్, కాళిదాస్ జయరామ్), ఒక చెల్లి (దుషారా విజయన్). చిన్నప్పుడే తల్లిదండ్రులు దూరమవుతారు. టౌన్‌కి వెళ్లొస్తామని చెప్పి మళ్లీ తిరిగిరారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు రాయన్ చేత కత్తిపట్టిస్తాయి. భయపడకుండా పోరాటం చేయడం అప్పట్నుంచే అలవాటవుతుంది. తన తోబుట్టువులకు అన్నీ తానై, ముగ్గురినీ వెంట పెట్టుకుని టౌన్‌కి చేరుకుంటాడు రాయన్. ఓ మార్కెట్లో పనిచేస్తూ నలుగురూ అక్కడే పెరిగి పెద్దవుతారు. అక్కడ దురై (శరవణన్), సేతు (ఎస్.జె.సూర్య) గ్యాంగ్స్ మధ్య ఎప్పట్నుంచో ఆధిపత్య పోరాటం కొనసాగుతుంటుంది.

## 'మార్ ముంతా ఛోడ్ చింతా' మాస్ డ్యూయెట్

### ఎవరినీ కించపరిచే ఉద్దేశ్యం లేదు: మణిశర్మ

రామ్ పోతినేని-పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' కావ్యా థాపర్ కథానాయిక. ఆగస్టు 15న ఈ మాస్ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల దీనినుంచి 'మార్ ముంతా ఛోడ్ చింతా' అనే మాస్ పాటను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ పాట మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. మణిశర్మ సంగీత దర్శకత్వంలో రాహుల్ సిప్లిగంజ్ దాన్ని ఆలపించారు. తాజాగా ఈ పాటకు సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలు వీళ్లిద్దరూ పంచుకున్నారు. మా ఇద్దరి కాంబినేషన్‌లో చాలా విభిన్నమైన పాటలు వచ్చాయి. పోకిరిలోని 'డోలె డోలె', ప్రభాస్ 'ఏక్ నిరంజన్'లోని పాటలు, పవన్‌కల్యాణ్ సినిమాలోని 'మెలికల్ తిరుగుతుంటే అమ్మాయో' వంటి పాటలు హిట్‌గా నిలిచాయి. పూరీ జగన్నాథ్ పాట కాన్సెప్ట్‌ను ఐదు నిమిషాల్లో చెప్పేస్తారు. నాకు పూర్తి స్వేచ్ఛనిస్తారు. 'ఇస్మార్ట్ శంకర్'లో వచ్చిన 'దిమాక్ ఖరాబ్'ను 'మార్ ముంతా ఛోడ్ చింతా' పాట మరిపించాలని చెప్పారు. చాలా కష్టమనుకున్నాను. 2 రోజులు ఆలోచించా. చివరకు షాపింగ్‌కు వెళ్తూ ట్యాక్సీలో ఓ ట్యూన్ విన్నా. అలా ఈ పాట ప్రయాణం మొదలైంది. అది సంచలనం సృష్టించింది. కొన్ని వింతలు మన ప్రమేయం లేకుండా జరుగుతాయి. వాటిని మనం ఎంజాయ్ చేయాలంతే. చాలామంది ఈ పాటను ఐటెమ్ సాంగ్ అనుకుంటున్నారు. కానీ, ఇది డ్యూయెట్. సోషల్ మీడియాలో వచ్చే మీమ్స్ ఆధారంగా దీని లిరిక్స్ రాశాం. కేసీఆర్ గారంటే అందరికీ గౌరవం ఉంది. ఆయన సరదాగా చెప్పిన ఓ పదాన్ని ఇందులో తీసుకున్నామంతే. ఎవరినీ నొప్పించడం మా ఉద్దేశం కాదు. నా 27 ఏళ్ల కెరీర్‌లో నేను ఎవరినీ నొప్పించలేదు. ఈ పాటలో కేసీఆర్‌ను ఒకసారి తలచుకున్నాం. దయచేసి అలానే అందరూ భావించండి. ఇది కేవలం వినోదం కోసమే అన్నారు.




## రైటర్‌గా మారిన నటుడు నాని

'హాయ్ నాన్న' తో ఇటీవల మంచి విజయాన్ని అందుకున్న నటుడు నాని తదుపరి సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఇదిలాఉండగా, ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. ఆయన రైటర్‌గా మారినట్లు తెలుస్తోంది. 'హిట్ 3' కోసం ఆయన కథ రాస్తున్నారని.. దానిని ఆధారంగా చేసుకుని దర్శకుడు శైలేశ్ కొలను స్క్రిప్ట్ సిద్ధం చేయనున్నారని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ఇటీవల తెలుగులో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల్లో 'హిట్'కు విశేష ప్రేక్షకాదరణ సొంతమైంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఇప్పటికే రెండు చిత్రాలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్నాయి. దర్శకుడిగా శైలేశ్‌కు గుర్తింపు తెచ్చిపెట్టాయి.






## అతన్ని తీసుకొని గంభీర్ తప్పు చేశాడా?

టీమిండియా టీ20 ప్రపంచకప్ విజయంతో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. దాంతో గౌతమ్ గంభీర్‌ను బీసీసీఐ ద్రవిడ్‌కు వారసుడిగా ఎంపిక చేసింది. ద్రవిడ్‌తో పాటు అతని సపోర్ట్ స్టాఫ్‌లోని బ్యాటింగ్ కోచ్, బౌలింగ్ కోచ్‌లు కూడా తప్పుకున్నారు.
ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను మాత్రం పొడిగించారు. దిలీప్‌ను కొనసాగించేందుకు ఒప్పుకున్న గంభీర్.. అసిస్టెంట్ కోచ్‌లుగా టీమిండియా మాజీ క్రికెటర్ అభిషేక్ నాయర్, నెదర్లాండ్స్ మాజీ క్రికెటర్ ర్యాన్ టెన్ డస్చేట్‌ను నియమించుకున్నాడు. బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్ కోసం పట్టుబడుతున్నాడు. ప్రస్తుతం ఆ ప్రక్రియ కొనసాగుతోంది.
అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డస్చేట్‌లు ఐపీఎల్‌లో కేకేఆర్‌కు అసిస్టెంట్ కోచ్‌లుగా వ్యవహరించారు. యువ ఆటగాళ్లను తయారు చేయడంలో అభిషేక్ నాయర్ కీలక పాత్ర పోషించాడు. దాంతో గంభీర్ అతని పేరు సూచించగానే అసిస్టెంట్ కోచ్‌గా బీసీసీఐ నియమించింది. అయితే మరో అసిస్టెంట్ కోచ్‌గా ర్యాన్ టెన్ డస్చేట్‌ను నియమించడంపై మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ఓ విదేశీ ఆటగాడిని కోచ్‌గా ఎలా నియమిస్తారు? అనే ప్రశ్న వ్యక్తమవుతోంది. గతంలో టీమిండియాకు హెడ్ కోచ్‌గా వ్యవహరించిన ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ గ్రేగ్ ఛాపెల్ జట్టుకు తీవ్ర నష్టం చేశాడు. ఆటగాళ్ల మధ్య చిచ్చు పెట్టి అనవసర వివాదాలకు కారణమయ్యాడు. దాంతో విదేశీ కోచ్‌లను నియమించకూడదని బీసీసీఐ నిర్ణయించింది. స్వదేశీ ఆటగాళ్లకే కోచ్‌లుగా నియమించుకునేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. అనిల్ కుంబ్లే, రవి శాస్త్రి హెడ్ కోచ్‌లుగా ఉన్న సమయంలో అసిస్టెంట్‌లుగా ఒక్క విదేశీ ఆటగాడికి అవకాశం ఇవ్వలేదు. కానీ గంభీర్ మాత్రం సహాయ కోచ్‌గా ర్యాన్ టెన్‌ను నియమించుకోవడాన్ని అభిమానులు తప్పుబడుతున్నారు. నెదర్లాండ్స్‌కు చెందిన ర్యాన్ టెన్‌తో గంభీర్‌కు మంచి స్నేహం ఉంది. కేకేఆర్‌కు అతను సారథిగా ఉన్న సమయంలో ర్యాన్ టెన్ ఆటగాడిగా జట్టులో ఉన్నాడు. పసికూన నెదర్లాండ్స్ జట్టులో స్టార్ క్రికెటర్‌గా ఎదిగేందుకు ర్యాన్ టెన్ ఎంతో కష్టపడ్డాడు. అతని ప్రయత్నాలకు ముగ్ధుడైన గంభీర్.. కేకేఆర్ ప్లేయర్‌గా, సపోర్ట్ స్టాఫ్ మెంబర్‌గా అవకాశం ఇచ్చాడు. ఇప్పుడు ఏకంగా టీమిండియాలోకి తీసుకున్నాడు. గంభీర్ నిర్ణయానికి నో చెప్పలేక బీసీసీఐ కూడా ర్యాన్ టెన్‌ను అసిస్టెంట్ కోచ్‌గా నియమించింది.అయితే ర్యాన్ టెన్‌ను కోచ్‌గా తీసుకొని గంభీర్ తప్పు చేశాడని కొంతమంది అభిమానులు అభిప్రాయపడుతున్నారు.



## పారిస్ ఒలింపిక్స్‌లో 11 ఏళ్ల చిన్నారి

విశ్వ క్రీడలకు సమయం ఆసన్నమైంది. మరికొన్ని గంటల్లో పారిస్ 'ఒలింపిక్స్' అధికారికంగా ఆరంభం కానున్నాయి.ఈరోజు రాత్రి 11 గంటల నుంచి ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా మొదలుకానున్నాయి. పారిస్‌లో ప్రవహించే సీన్ నదిపై ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాల నుంచి 10 వేల మందికి పైగా అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. ఇందులో 11 ఏళ్ల చిన్నారి కూడా ఉండడం విశేషం. పారిస్ ఒలింపిక్స్‌లో చైనాకు చెందిన 11 ఏళ్ల చిన్నారి జెంగ్ హావోహావో పాల్గొంటోంది. మహిళల స్కేట్ బోర్డింగ్ ఈవెంట్‌లో జెంగ్ పాల్గొనుంది. దాంతో పారిస్ విశ్వక్రీడల్లో పాల్గొనే అత్యంత పిన్నవయస్కురాలిగా రికార్డుల్లోకి ఎక్కింది. ఒలింపిక్స్ ఆల్-టైమ్ లిస్ట్‌లో మాత్రం డిమిట్రియోస్ లౌండ్రాస్ ఉన్నాడు. గ్రీకు జిమ్నాస్ట్ అయిన లౌండ్రాస్ 1896లో 10 సంవత్సరాల 218 రోజుల వయస్సులో ఒలింపిక్స్‌లో ఆడారు.





## బంగ్లాదేశ్‌పై ఘన విజయం

మహిళల ఆసియా కప్ లో భాగంగా.. ఈరోజు బంగ్లాదేశ్ తో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ ఘన విజయం సాధించింది. 10 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. 81 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఓపెనర్లు కేవలం 11 ఓవర్లలోనే ఛేదించారు. భారత్ ఓపెనర్లు స్మృతి మంధాన (55లి), షఫాలీ వర్మ (26లి) పరుగులు చేశారు. దీంతో.. భారత జట్టు ఫైనల్స్ లోకి ప్రవేశించింది. ఈరోజు రాత్రి శ్రీలంక– పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. అందులో ఏ టీమ్ గెలుస్తే.. ఆ టీమ్ తో ఎల్లుండి భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 80 పరుగులు మాత్రమే చేసింది. భారత్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి బంగ్లా జట్టును స్కోరు చేయకుండా కట్టడి చేశారు. దీంతో.. బంగ్లా తక్కువ స్కోరు చేసింది. బంగ్లా బ్యాటింగ్ లో కెప్టెన్ నిగర్ సుల్తానా అత్యధికంగా (32) పరుగులు చేసింది. ఆ తర్వాత.. శోర్ణా అక్తర్ (19) రన్స్ సాధించింది. మిగతా అందరు బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఇండియా బౌలింగ్ లో రేణుకా సింగ్, రాధా యాదవ్ చెరో 3 వికెట్లు తీశారు. ఆ తర్వాత పూజా వస్త్రాకర్, దీప్తి శర్మ తలో వికెట్ సాధించారు.

## హెడ్-మాక్స్‌వెల్ విధ్వంసం..

అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్-2024లో వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు ఫైనల్‌కు చేరింది. గురువారం శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌తో జరిగిన క్వాలిఫయర్ మ్యాచ్‌లో వాషింగ్టన్ ఆల్‌రౌండ్‌షోతో సత్తాచాటి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ట్రావిస్ హెడ్ (77 నాటౌట్‌బీ 44 బంతుల్లో, 10 ఫోర్లు, 3 సిక్సర్లు), గ్లెన్ మాక్స్‌వెల్ (54 నాటౌట్‌బీ 23 బంతుల్లో, 4 ఫోర్లు, 5 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడారు. మొదట బ్యాటింగ్ చేసిన శాన్‌ఫ్రాన్సిస్కో 19 ఓవర్లలో 145 పరుగులకు ఆలౌటైంది. హసన్ ఖాన్ (57బీ 36 బంతుల్లో, 36 బంతుల్లో, 6 సిక్సర్లు) అర్థశతకంతో ఆదుకున్నాడు. కెప్టెన్ కోరి అండర్సన్ (26బీ 19 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించాడు. వాషింగ్టన్ బౌలర్లలో రచిన్ రవీంద్ర నాలుగు, జేన్సన్ మూడు వికెట్లతో సత్తాచాటారు. 2.4 ఓవరల్లో రచిన్ 11 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన శాన్‌ఫ్రాన్సిస్కో 66 పరుగులకు కీలక అయిదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ స్థితిలో బ్యాటింగ్‌కు వచ్చిన అండర్సన్‌తో కలిసి హసన్ ఖాన్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. దూకుడుగా ఆడుతూ జట్టుకు పోరాడే స్కోరు అందించాడు. అనంతరం ఛేదనలో వాషింగ్టన్ ఫ్రీడమ్ 15.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అయితే వాష్టింగ్టన్‌కు శుభారంభం దక్కలేదు. రెండో ఓవర్‌లో కెప్టెన్ స్టీవ్ స్మిత్ (1బీ 3 బంతుల్లో) వెనుదిరిగాడు.

## కేకేఆర్ మాజీ ప్లేయర్ కావడంతోనే సూర్య కెప్టెన్ అయ్యాడు: ప్రజ్ఞాన్ ఓజా

కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మాజీ ప్లేయర్ కావడంతోనే సూర్యకుమార్ యాదవ్‌కు టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు దక్కాయని మాజీ క్రికెటర్, హైదరాబాద్ స్టార్ ప్రజ్ఞాన్ ఓజా అన్నాడు. కేకేఆర్ కెప్టెన్‌గా గౌతమ్ గంభీర్ ఉన్న సమయంలో సూర్యకుమార్ యాదవ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడని, ఆ సమయంలో ఆ ఇద్దరి మధ్య మంచి సంబంధాలున్నాయని గుర్తు చేశాడు. ఆ సత్సంబంధాల నేపథ్యంలోనే హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంపికైన వెంటనే.. టీ20 సారథిగా సూర్యను తీసుకున్నాడని తెలిపాడు. అంతేకాకుండా హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యగా మారుతుందని కూడా గంభీర్, సెలెక్టర్ల భావించారని తెలిపాడు.



రాహుల్ ద్రవిడ్ వారసుడిగా టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గంభీర్.. తన మార్క్ నిర్ణయాలు తీసుకుంటున్నాడు. టీ20 సారథ్య బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించాడు. శుభ్‌మన్ గిల్‌ను మూడు ఫార్మాట్లకు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశాడు. ప్రస్తుతం శ్రీలంక పర్యటనకు వెళ్లిన టీమిండియా శనివారం నుంచి మూడు టీ20లు, ఆగస్ట్ 2 నుంచి మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ క్రమంలో తాజాగా వన్ ఇండియా హిందీ చానెల్‌తో మాట్లాడిన ప్రజ్ఞాన్ ఓజా.. కెప్టెన్సీ మార్పుపై ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'సూర్యకుమార్ యాదవ్ చాలా తెలివైన ఆటగాడు. అతనికి గంభీర్‌తో మంచి సంబంధాలున్నాయి. ఐపీఎల్‌లో ఈ ఇద్దరి కలిసి కేకేఆర్‌కు ఆడారు. గౌతమ్ గంభీర్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు సూర్యకుమార్ యాదవ్ అతనికి డిప్యూటీగా వ్యవహరించాడు. కాబట్టి వారిద్దరి మధ్య మంచి అండర్‌స్టాండింగ్ ఉంది. హార్దిక్ పాండ్యాను ఫిట్‌నెస్ సమస్యలు వెంటాడుతాయని గంభీర్, సెలెక్టర్లు భావించారు. దాంతోనే అతన్ని తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. టీ20 ప్రపంచకప్ 2026ను దృష్టిలో పెట్టుకొని కెప్టెన్సీ మార్పు నిర్ణయం తీసుకున్నారు. టీ20 సారథిగా అనుభవంతో పాటు మెచ్యూరిటీ కలిగిన ఆటగాడు కావాలనుకున్నారు. హార్దిక్ పాండ్యా తర్వాత సూర్యకుమార్ యాదవ్ బెస్ట్. అతని కంటే అత్యుత్తమమైన ఆటగాళ్లు ఎవరున్నారు? హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో సూర్యను ఎంపిక చేశారు. ఇది సరైన నిర్ణయమని నా ఫీలింగ్'అని ప్రజ్ఞాన్ ఓజా చెప్పుకొచ్చాడు.
శ్రీలంక పర్యటనకు ఎంపికైన భారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, రిషభ్ పంత్(కీపర్), సంజూ శాంసన్(కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహమ్మద్ సిరాజ్.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).

## వైసీపీ ప్రభుత్వం తగ్గించిన హెచ్ఆర్ఏ రేట్లను

# కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలి

**-మార్చిలో నియమించిన ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి**

**సిద్దవటం సూర్యవాస్తవం:** గత వైసీపీ ప్రభుత్వం 11వ పిఆర్సీ అస్తవ్యస్థంగా అమలు పరచింది. అందులో భాగంగా హెచ్ఆర్ఏ స్లాబును 12,14.5,20 ఉన్న వాటిని తగ్గించి 10,12,16గా అమలు పరచింది. ఇది ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించిందని సిద్దవటం, బాకరాపేట, ఎగువపేట, బేటాలియన్ జిల్లాపరిషద్ హైస్కూల్స్ నందు ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంభం బాలగంగిరెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి ఇలియాస్ బాషా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తెలిపారు. తద్వారా మునిసిపాలిటీ, కార్పొరేషన్ లలో నివసించే ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు ఇబ్బందిపడుతున్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 12 వ పిఆర్సీ లో పాత హెచ్ఆర్ఏ స్లాబ్ లను పునరుద్ధరించాని కోరారు. మార్చిలో నియమించిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు 4 నెలలు అయిన ఇంతవరకు రాలేదని వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రస్తుత విద్యావిధానాన్నీ వీలైనంత తొందరగా సమీక్షించి మార్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణ, నరసింహులు , రామాంజనేయులు, రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.




## కర్నాటక లిక్కర్ జిల్లాలోకి ప్రవేశించకుండా

# ప్రత్యేక నిఘా వేయండి

**-జిల్లా సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేయండి - ఎస్పీ కె.వి.మురళీకృష్ణ**





**రాయదుర్గం (సూర్య వాస్తవం):** రాయదుర్గం అర్బన్, రాయదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్లను శుక్రవారం ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్లలోని లాకప్ గదులు, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జి.డి మరియు రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసు స్టేషన్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ రెండు పోలీసు స్టేషన్ల పరిధిల్లో ఉన్న గ్రామాలలో తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఎక్కడా లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విజబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాహనాల తనిఖీలు తప్పకుండా నిర్వహించాలన్నారు. నేరాలను అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని. మట్కా, పేకాట, తదితర అసాంఘికకార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజల ఫిర్యాదులను చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. స్టేషన్ పరిధిలో బీట్లు తిరిగే సమయంలో చెడునడత, హిస్టరీ షీట్లు కలిగిన వారిని తనిఖీచేసి, వారి కదలికలపై నిఘా పెట్టాలన్నారు. సిబ్బందికి కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, రాయదుర్గం అర్బన్, రూరల్ సి.ఐలు శ్రీనివాసులు, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## విద్యారంగానికి నష్టం చేసే జీవో 117ను రద్దు చేయాలి

**- ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి**




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా రంగానికి తీవ్ర నష్టం చేకూర్చే జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఎపిటిఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 117 అమలు వల్ల ప్రాథమిక పాఠశాల నుంచి మూడు నాలుగు ఐదు తరగతులను వేరు చూసి ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం వల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యమైపోయాయన్నారు. ప్రాథమిక పాఠశాలలను 1 నుంచి 5 తరగతుల వరకు కొనసాగించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలన్నారు. సీబీఎస్ఈ, ఐబి, టోఫెల్ లను రద్దు చేయాలన్నారు. ప్లస్ 2 ఉన్నత పాఠశాలలకు పదోన్నతుల ద్వారా ఉపాధ్యాయులను నియమించాలన్నారు. అనవసరమైన యాప్ లను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలన్నారు. జనవరి 2024 నుంచి పదవీవిరమణల వల్ల ఎర్పడిన ఖాళీలను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. మినిమం టైమ్ స్కేలు మీద నియమింపబడ్డ 1998,2008 డియస్సీ ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులర్ చేయాలన్నారు. విద్యాశాఖమంత్రి వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్టంలోని ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ క్రిష్ణారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సయ్యద్ భాషా, జిల్లాకౌన్సిలర్లు రమణయ్య, రామసుధాకర్ రెడ్డి, ఖాజాపీరా, రామమునిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విలేఖరిపై చర్యలు తీసుకోవాలి

**- పాత్రికేయ యూనియన్లు**

**రాజంపేట సూర్య వాస్తవం :** కడప జిల్లా చెన్నూరుకు చెందిన నకిలీ విలేఖరి మాధవరెడ్డిపై చర్యలు తీసుకోవాలని రాజంపేట జర్నలిస్టు యూనియన్ల నాయకులు కోరారు. గతంలో రాజంపేట పట్టణంలో సంచనలంగా మారిన ఒక కిడ్నాప్ కేసుకు సంబంధించి పత్రికలలో వార్త ప్రచురితమవగా ఆ ఘటనలో భాగస్వామి అయినటువంటి మాధవరెడ్డి శుక్రవారం మన్నూరులోని రూరల్ పోలీస్ స్టేషన్ నందు రాజంపేట పాత్రికేయులు లంచాలు తీసుకుని వార్త రాస్తారు అంటూ అసభ్య పదజాలంతో దూషణలకు పాల్పడ్డాడు. ఇవన్నీ సిసి ఫుటేజ్‌లో రికార్డు అవ్వగా యూనియన్లకు అతీతంగా రాజంపేటలోని పాత్రికేయులందరూ ముకుమ్మడిగా శుక్రవారం రూరల్ సీఐ రవీంద్రకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ కడప, చెన్నూరులలో విలేకరినని చెప్పుకుంటూ మాధవరెడ్డి మోసాలకు పాల్పడుతుండేవాడని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభమైన పాత్రికేయులను అసభ్య పదజాలంతో దూషించి నిందించిన మాధవరెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



సీఐ రవీంద్ర కు ఫిర్యాదు చేస్తున్న పాత్రికేయులు



## మంత్రి చొరవతో బోర్ ఏర్పాటు

**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటిలోని వార్డు పర్యటనలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలో 33వ వార్డు ఇందిరమ్మ కాలనీ లో పర్యటించిన మంత్రి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి దృష్టికి నీటి సమస్య రావడంతో ఆయన సమస్యను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడంతో వెంటనే స్పందించి బోర్ ఏర్పాటుకు మంత్రి ఆదేశించారు దీంతో మంత్రి సోదరుడు రాహుల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ లో మున్సిపల్ అధికారులు నూతనంగా బోర్ కు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభం చేశారు దీంతో ప్రజా సమస్యల పై వెంటనే స్పందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆషాఢ మాస మూడవ శుక్రవారం సందర్భంగా విశేష పూజలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఆషాఢమాస మూడవ శుక్రవారం సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు జరుగుచూ విశేషంగా అమ్మవారికి దివ్యపరిమళ చందనంతో విశేష అలంకారము నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తాదులు వచ్చి దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అండ్ సహాయ కమీషనర్ శంకర బాలాజీ, చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలి

**–ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి**



**అనంతపురం (సూర్య వాస్తవం):** సమాజంలో ఎక్కడ చూసినా అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, అందుకు జరుగుతున్న ఉదంతాలే తిరుగులేని సాక్ష్యంగా నిలుస్తున్నాయని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో అమ్మాయిల విషయంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఆత్మకూరు కేజీబీవీ స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సదస్సులో అమ్మాయిల రక్షణ, చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మాదకద్రవ్యాల వల్ల జీవితాలు ఎలా నాశనం అవుతాయో అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పీడీ శ్రీదేవి హాజరై మాట్లాడారు. అనంతపురం రూరల్ సీడీపీఓ ధనలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్ లావణ్య, సఖి వన్ స్టాప్ సెంటర్ మేనేజర్ శాంతామణి, ఐసీపీఎస్ అవుట్ రీచ్ వర్కర్ వాల్మీకి రమాదేవి, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ సుహాసిని, మహిళా పోలీసులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఏపివివిపి కార్యవర్గాన్ని అభినందించిన ఏపీ ఎన్జీవో సభ్యులు




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఏపివివిపి జిల్లా కార్యవర్గంలో కడప డిసిహెచ్ఎస్ ఆఫీసులో జరిగిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు వుల్లి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా డిసిహెచ్ఎస్ ఆఫీసులో ఏఓగా పనిచేస్తున్న భూమిరెడ్డిని, మన ప్రొద్దుటూరు హాస్పిటల్ నుండి జిల్లా కార్యదర్శిగా సీనియర్ నర్సింగ్ ఆఫీసర్,(హెడనర్స్) టి.దేవమని, ఉపాధ్యక్షులుగా జూనియర్ నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్) వాణిని అడహాక్ బాడి లో ఎన్నుకున్నారు. వారందరికీ ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తరుపున అభినందనలు తెలుపుతూ ఏపివివిపి ఉద్యోగుల సమస్యల విషయములో చొరవ తీసుకొని మంచి పేరు సంపాదించుకోవాలని అధ్యక్షులు కెజే రఘురామిరెడ్డి మరియు కార్యదర్శి జె. రామసుబ్బయ్య సూచించారు.

## పూడికతీత పనులకు నిధుల మంజూరు




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి పూడికతీత పనులకు గానూ మున్సిపల్ పరిధిలో పూడికతీత పనులకు 1.21 కోట్లు నిధుల మంజూరు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. ఈ విషయమై ఆయన వ మా ట్లా డు తూ మున్సిపాలిటీ కాలువల పూడికతీత పనులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చొరవతో 1.21 కోట్లు నిధులు విడుదల అయ్యాయని అన్నారు. నిధులు వచ్చిన వెంటనే మున్సిపాల్టిలో కాలువల్లో పూడిక తీత పనులు మొదలు గుడి పెట్టి ప్రొద్దుటూరు మున్సిపాల్టిని సుందరంగా తీర్చిదిద్దుతామని వివరించారు.

## యువతకు ఉపాధి కల్పించేందుకు

# ప్రణాళికను రూపొందించండి

**-జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**





**పుట్టపర్తి, సూర్య వాస్తవం:** జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కరువు మండలాల్లో, యాస్పిరేషన్ బ్లాక్ లలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని పరిశ్రమలు, ఎంప్లాయిమెంట్, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక జిల్లాలో నైపుణ్యాభివృద్ధికి బలమైన పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం, క్లిష్టమైన అంతరాలను పరిష్కరించడం, ఆర్థికాభివృద్ధి, సామాజిక అభివృద్ధికి జాతీయ ప్రాధాన్యతలతో సరిపెట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక శ్రామిక శక్తిని బలోపేతం చేయడానికి, ఉపాధిని మెరుగు పరచడానికి మరియు వివిధ రంగాలలో నైపుణ్యం అంతరాలను తగ్గించడానికి కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ ఖయ్యుం, డిఆర్డిఏ పిడి నరసయ్య, పరిశ్రమ శాఖ జీఎం చాంద్ బాషా, ఎల్డిఎం రమణ కుమార్, వ్యవసాయ శాఖ ఏవో సుబ్బారావు, ఎస్సీ సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్, కియా కంపెనీ ప్రతినిధి జి రవి శంకర్, మెప్మా ప్రతినిధి వసుదేవ రెడ్డి, చేనేత శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఏ ఈవో గీత, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ర్యాలీ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కార్గిల్ దివస్ సందర్భంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ ప్రారంభించారు. కార్గిల్ యుద్ధం నందు అమరులైన వీరజవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నినాదాలతో ర్యాలీగా కళాశాల ప్రాంగణం నుంచి శివాలయం సర్కిల్ వరకు నిర్వహించారు. జై జవాన్ జై కిసాన్ నినాదాలతో జవాన్ లేనిదే మన దేశ రక్షణ లేదు అని వాళ్ళ యొక్క విలువను తెలియజేస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు విద్యార్థిని విద్యార్థులు వీర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ మన జాతీయ పతాకం తో ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్, ఏవో సలీం, ప్రిన్సిపల్ ముస్తఫా, మౌనయ్య, ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ దావీద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

